నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం అక్టోబర్ 08 , 2024 www.navatelangana.com

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -మిర్యాలగూడ రూరల్



ఈనెల 15 నుంచి ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో శేషగిరిశర్మ అన్నారు. సోమవారం మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయంలోని రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని, తాగునీటి సదుపాయం కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని అవంతీపురంలో రెండు, తుంగపాడు.తడకమళ్ల, రాయినిపాలెం, కాల్వపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సైదానాయక్, షఫి, రమేష్, బింధు, గోపి, అఫ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఆర్థిక సహాయం

నవతెలంగాన- చిట్యాల



దసరా పండుగను పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న 20 మంది మున్సిపల్ కార్మికులకు సోమవారం బీజేపీ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆయన నివాసంలో రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడల పెద్ద నరసింహ యాదవ్ ,మేడి యాదయ్య ,పాల లక్ష్మయ్య, మేడి శేఖర్, జడల నరసింహ తదితరులు పాల్గొన్నారు .

సన్నాలకు, దొడ్డు రకాలకు ప్రత్యేక కేంద్రాలు

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 871 ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- సన్నాలకు రూ.500 బోనస్

నవతెలంగాణ -ప్రాంతీయ ప్రతినిధి నలగొండ

వానాకాలం నుంచి సన్నాలకు రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించిన నేపథ్యంలో.. ఆ దిశగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అధికారులు సిద్ధం చేశారు. వరి ధాన్యంలో సన్న, దొడ్డు రకాలకు ఐకెపి, పీఏసీఎస్, మెప్మా ద్వారా కొనుగోలు చేసేందుకు సన్నాహాలు పూర్తి చేశారు. సన్నాలు, దొడ్లు రకం ధన్యం కొనుగోలుకు వేర్వేరుగా కేంద్రాలు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3 లక్షల 3 వేల 927 ఎకరాల్లో సన్నాల ధాన్యం సాగవ్వగా, 8.4 లక్షల 8 వేల 687 ఎకరాల్లో దొడ్డు రకం సాగైంది. ఇందుకనుగుణంగా ఉమ్మడి జిల్లాలో 871 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

రైతులకు ఇబ్బంది కలగకుండా సన్న రకం వడ్లకు, దొడ్డు రకం వడ్లకు గ్రామాల్లో వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేసే విధంగా అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఇప్పటికే జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు



చేసి స్థలాలను ఎంపిక చేసే పనిలో నిమగ్నమయ్యారు. కొనుగోలు కేంద్రంలో బార్దాన్, బస్తాలతో పాటు, వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కూడా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మొత్తం 871 కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. నల్లగొండ 375, సూర్యాపేట 206, యాదాద్రి 290 కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నారు. అయితే, సన్నాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో 53శాతం సన్నాలు సాగు చేసినట్టు అధికారులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3 లక్షల 3 వేల, 927 ఎకరాల్లో సన్నాలు సాగు చేసినట్టు అధికారులు వెల్లడించారు. అందులో నల్లగొండ 2 లక్షల 68 వేల 778 ఎకరాల్లో సాగు చేశారు. సూర్యాపేట జిల్లాలో 93 వేల 188 ఎకరాలు, భువనగిరి యాదాద్రి జిల్లాలో 31,961 ఎకరాల్లో రైతులు సాగు చేశారు.

అలాగే, ఉమ్మడి జిల్లాలో 8.4 లక్షల 8 వేల 687 ఎకరాల్లో దొడ్డు రకం ధాన్యం సాగు చేసినట్టు అధికారులు తెలిపారు. నల్లగొండలో 2 లక్షల 41,404, సూర్యాపేట జిల్లాలో 3 లక్షల 79 వేల 746 ఎకరాలు, భువనగిరి యాదాద్రి జిల్లాలో 2,27,537 ఎకరాల్లో దొడ్డు రకం వరి ధాన్యం సాగైనట్టు వివరించారు. దొడ్డు రకం ఎక్కువగా నల్లగొండ జిల్లాలో సాగైనట్టు చెప్పారు.

సన్నాలకు 500 రూపాయలు బోనస్.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించింది. ఉమ్మడి జిల్లాలో 53శాతం సన్నాలు సాగు అయినట్టు అధికారులు చెప్తున్నారు.

ప్రజలను రక్షించేందుకే మూసీ ప్రక్షాళన

- మూసీ సమీపంలో హరీశ్‌రావు ,కేటీఆర్ నెల రోజులు ఇంటికిరాయికి ఉంటే ఆ వాసన ఎట్లా ఉంటుందో తెలుస్తుంది
- జగదీశ్‌ర్ రెడ్డి కి తెలివి లేదు...
- రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ- దేవరకొండ



మూసీ వల్ల రోగాల పాలవుతున్న ప్రజలను రక్షించేందుకు తమ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేస్తుంటే హరీశ్‌రావు ,కేటీఆర్ కపట రాజకీయం చేస్తున్నారని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. సోమవారం స్థానిక సాయి శివ గార్డెన్‌లో దేవరకొండ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నాయిని జమున మాధవరెడ్డి .వైస్ చైర్మెన్ తో పాటు కమిటీ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూసీలో ఇల్లు కూలిపోయిన వారికి బాధితులకు ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. మూసీ సమీపంలో హరీశ్‌రావు కేటీఆర్ నెల రోజులు ఇల్లు కిరాయికి తీసుకొని ఉంటే ఆ వాసన ఎట్లా ఉంటుందో తెలుస్తుందన్నారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డికి తెలివి లేదని, జిల్లాలోని ప్రాజెక్టుల ,రోడ్లపై అవగాహన లేదన్నారు.దేవరకొండ, మునుగోడు, నకిరేకల్, నాగార్జున సాగర్ నియోజకవర్గాలతో పాటు, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసేందుకు 2005 నుండి ఎస్ఎల్బీసీ సొరంగం ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. 40 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తికాగా, ఇంకా 9.5 కిలోమీటర్ల మిగిలిందని, గత ప్రభుత్వం ఎస్ఎల్బీసీ పనులను గాలిలో ఉంచగా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంపై ఒత్తిడి పెట్టి నిధులు కేటాయించి అమెరికా నుండి మిషన్ రిపేరీకి మార్గం సుగమం చేశామన్నారు. వచ్చే డిసెంబర్ లో రెండు మిషన్ల ద్వారా పనులు ప్రారంభించి 30 నెలల్లో పూర్తి చేసి సాగునీరు అందిస్తామన్నారు. దేవరకొండ నియోజకవర్గం లోని మాల్ వద్ద స్కిల్ యూనివర్సిటీని నిర్మిస్తున్నామని తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించడమే తమ అధ్యయనంఅని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని రహదారులను పూర్తిచేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అంగడిపల్లి- పీఏ పల్లి రహదారికి లైనింగ్ చేసి రహదారి నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతులకు అండగా ఉండే ప్రభుత్వమని, అన్ని విషయాలలో తాము రైతులకు న్యాయం చేస్తామన్నారు. నూతన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జమున మాధవరెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రైతుల సంక్షేమం కోసం తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెయింట్ కలెక్టర్ శ్రీనివాసులు,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని ఛాయాదేవి ,ఆర్డిఓ శ్రీరాములు,దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ లక్ష్మయ్య, జిల్లా డీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్, ఇతర అధికారులు,



మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసే వరకు పోరాటం

- పండగ పూట పస్తులతో ఉంచొద్దు
- గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట ఉపాధ్యక్షులుపాలడుగు సుధాకర్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికులకు తీసుకొచ్చిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీలలో పారిశుధ్యం ,మంచినీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణ , తదితర పనులు నిర్వహిస్తూ ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకొస్తే కార్మికుల కనీస వేతనాలు పెంచుతామని, అర్హత కలిగిన వారిని పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారని వాటి అమలుకు ఎలాంటి చర్యలు తీసుకుందో చెప్పాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా కష్టాలు పోతాయని ఆశపడ్డ కార్మికులకు వారి సమస్యలు పరిష్కారం కాకపోగా మరింతగా పెరిగాయని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వానికి గ్రామపంచాయతీ కార్మికుల పైన ఏమాత్రం ప్రేమ ఉన్న మల్టీపర్పస్ వర్కర్స్ తో సంబంధం లేకుండా అందరికీ వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి. వినోద్ కుమార్, జిల్లా నాయకులు ఏర్పుల సైదులు, పి. సర్వయ్య ఎర్ర అరుణ, కె. స్వప్న, లింగయ్య, కె. మంగారెడ్డి, నరసయ్య, జానయ్య, రామలింగయ్య, చంద్రయ్యమరియమ్మ అనుక్, ఏసు పాల్గొన్నారు.

పారిశుధ్య చర్యలు సమర్థవంతంగా చేపట్టాలి

- జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి



గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి తమ సమస్యలను విన్నవించేందుకు ప్రజావాణికి వచ్చిన పౌరుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ దరఖాస్తులను స్వీకరించి వాటి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో ,ఆరు గ్రామాల్లో , మున్సిపాలిటీ పరిధిలోని ఒక వార్డులో పైలట్ ప్రాజెక్టు కింద తీసుకొని డిజిటల్ సర్వేలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డిజిటల్ సర్వే ద్వారా కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా తీసుకొని ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ స్థానిక నాయకులను సమన్వయ పరుచుకుంటూ మండల అభివృద్ధిలో భాగ్యస్వాములు కావాలన్నారు. దసరా వేడుకలు సమీపిస్తున్నందున వీధి దీపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండలంలో 12 గ్రామపంచాయతీలోని 116 వార్డుల్లో మొత్తం 20,471 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుష ఓటర్లు 9923, స్త్రీ ఓటర్లు 10548 మంది ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శారదా దేవి, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ కోటేశ్వరి , అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల ఖాతాలోకి రూ.5లక్షలు

- నవతెలంగాణ కథనానికి స్పందన
- వినియోగదారుల సేవా కేంద్రం మూసివేత

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ



మహిళా సంఘాల పొదుపు, రుణాల డబ్బులు రూ.50 లక్షలు ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రం చిట్యాల యజమాని స్వాహా చేసినట్లు ఈనెల 2న నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన బ్యాంక్ అధికారులు సర్వీస్ పాయింట్ యజమాని వెంకటేష్ నుంచి నార్కట్‌పల్లి మండలం మాండ్ర గ్రామంలో ఉన్న శివశంకర్ సమభావన సంఘం, ఇతర మహిళ సంఘాల ఖాతాలలోకి యజమాని వెంకటేష్ నుంచి రికవరీ చేసి రూ.5 లక్షలు ఖాతాలో జమ చేసినట్లు మహిళా సంఘం సభ్యులు పేర్కొంటున్నారు. అదేవిధంగా సేవా కేంద్రంను పూర్తిస్థాయిలో మూసివేస్తూ ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రంగా చలామణి అవుతున్న బోర్డులను పూర్తిస్థాయిలో తుడిపేసి రంగులు వేయించారు. మహిళా సంఘాల డబ్బులను స్వాహా చేసిన కథనాన్ని నవతెలంగాణ పత్రికలో ప్రచురించి బాధితులకు న్యాయం చేసినందుకు మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



పాలస్తీనాపై మారణకాండను వెంటనే ఆపాలి

- మారణకాండను ఆపేందుకు భారత ప్రభుత్వం చొరవ చూపాలి
- సీపీఐ(ఎం) , సీపీఐ జిల్లాకార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నెల్లికంటి సత్యం

నవతెలంగాణ- క్లాక్‌టవర్

పాలస్తీనా గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మారణకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని , వెంటనే ఆపాలని సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శిలు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నెల్లికంటి సత్యం తెలిపారు. సోమవారం నాడు ఈ దాడులను నిరసిస్తూ నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఈ దాడులను ఆపాలని ఇజ్రాయిల్ పై ఒత్తిడి తేవాలని కోరారు. సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణపూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా అతలాకుతలం అయిందని, ఉద్దేశ పూర్వకంగానే పాఠశాలలు, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ ఈ దాడులకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అత్యంత క్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 41 వేల మంది పాలస్తీయన్లు మరణించారని చెప్పారు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే సమిధలయ్యారని, వీరే కాకుండా భవనాలు, పాఠశాలల కింద మరో 10వేల మంది సమాధి అయ్యారని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పౌరులు హత్యలు, అత్యాచారాలు, దాడులు, కిడ్నాప్‌లు వంటి అత్యంత హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. అంతర్జాతీయ న్యాయస్థానం దాడులు ఆపాలని కోరినప్పటికీ ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టిందని, ఈ దుశ్చర్యకు వ్యతిరేకంగా పాలస్తీనాకు సంఘీభావం ప్రకటించాలని ప్రజలు, ప్రజాతంత్ర వాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య ఎల్. శ్రావణ్ కుమార్ పబ్బు వీరస్వామి, బండ శ్రీశైలం, జి.రామచంద్రం, చినపాక లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, మహమ్మద్ సలీం, బి.నరసింహ, గంజి మురళీధర్, ఎస్.రామలింగయ్య, పి. నర్సిరెడ్డి, మురళి, తుమ్మల పద్మ, చాపల శీను, దండెంపల్లి సత్తయ్య, రమేష్, మల్లం మహేష్, అక్బర్, కుంభం కృష? రెడ్డి, లెనిన్, నలుపరాజు సైదులు, సుజాత, మన్నం బిక్షం, బొల్లు రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ -చిట్యాల

రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసిధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని, అన్ని రకాల వడ్లకు ఐదు వందల రూపాయల బోనస్ ఇవ్వాలని, అదే విధంగా రైతులందరికీ రైతు భరోసా డబ్బులు ఎకరానికి రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రయల్ రన్ పూర్తిచేసిన బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును మోటర్లు ఆన్ చేసి ప్రాజెక్టును వెంటనే నింపి రైతుల పంట పొలాలకు నీరు ఇవ్వాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ ,మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, మర్ల రామిరెడ్డి, కోలను సతీష్, బోయపల్లి శ్రీనివాస్, ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వేద గ్రీస్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో సీయోను మహాసభలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో ఆదివారం రాత్రి వేద గ్రీస్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో సీయోను మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

రైతులకు టోకరా పెట్టిన నకిలీ బ్యాంక్ అధికారులు

- ఏడుగురు నిందితులు అరెస్టు, రిమాండ్
- ఏడుమండలాలకు చెందిన 28 మంది రైతులను మోసం
- రూ.26 లక్షలు వసూలు
- విలేకరుల సమావేశంలోఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ



నకిలీ బ్యాంక్ అధికారులుగా చెలామణి అవుతూ,రైతులను, వ్యాపారస్తులను మభ్యపెడుతూ తక్కువ వడ్డీ రేటుకు రుణాలు ఇప్పిస్తామని మోసం చేస్తున్న ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు. కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పెద్దవూర మండలం వెలుగూడెంగ్రామానికి చెందిన కట్టెబోయిన పరమేశ్, మిర్యాలగూడ మండలం జంకుతండా వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన మమ్ముల జ్యోతి స్వరూప్‌మణి (అలియాస్) రాజేశ్, ప్రస్తుతం సూర్యాపేట పట్టణంలో నివాసముంటున్నారు. నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం , గ్రామానికి చెందిన షేక్ వజీర్ (పరారీలో), మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామానికి చెందిన కొండ శీను అలియాస్ శ్రీనివాస్,బాపూజీ నగర్, మిర్యాలగూడకు చెందిన గోగుల సురేశ్ అలియాస్ రమేశ్, జప్తివీరప్ప గూడెం గ్రామానికి చెందిన చిలుముల సైదులు (నకిలీ బ్యాంక్ అధికారిగా నటించిన వ్యక్తి). పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామానికి చెందిన పల్లెబోయిన నాగరాజు అలియాస్ నాగార్జున,అంబేత్కర్ కాలనీ, నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన ముప్పిడి సైదులు ఒక ముఠాగా ఏర్పడ్డారు. నకిలీ బ్యాంక్ అధికారులుగా చెలామణి అవుతూ రైతులకు వద్దకు వెళ్లి వారి భూములను తనఖాగా పెట్టుకొని తక్కువ వడ్డీ రేట్లకే బ్యాంక్ నుండి ఎక్కువ మొత్తంలో రుణాలు ఇప్పిస్తామని, ఏడుమండలాలకు చెందిన 28 మంది రైతుల నుంచి దాదాపు రూ.26 లక్షలు వసూలు చేశారు. వివిధ బ్యాంక్లలో పనిచేస్తున్న అధికారులుగా నటిస్తూ జిల్లాలోని పెద్దవూర, తిరుమలగిరి (ఎస్), నిడమనూర్, నేరేడుగొమ్ము, దేవరకొండ, పిఏ పల్లి మండలాలలోని అమాయక రైతుల నుండి రుణాలు ఇచ్చేందుకు ముందుగా రైతుల వద్ద నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేశారు. హాలియా మండలంలోని ఒక వ్యాపారికి సోషల్ వెల్ఫేర్ నుండి అధిక మొత్తంలో లోన్ ఇప్పిస్తామని నమ్మించి ఇప్పించకుండా ఒక ముఠాగా ఏర్పడి మోసం చేస్తున్న నిందితులను పెద్దవూర పోలీసులు వారిని పట్టుకున్నారు. వారి నుండి ప్రస్తుతానికి లక్షా అరవై అయిదు వేల రూపాయలు, రైతుల నుండి వారు తీసుకున్న పట్టాదారు పాసుపుస్తకాలు అగ్రిమెంట్ డాక్యుమెంట్స్‌ను స్వాధీనం చేసుకొని, వారి వద్ద రూ. 25 లక్షలా 7 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని కోర్టులో రిమాండ్ చేశారు. కోర్ట్ అనుమతితో నిందితులను కస్టడీలోకి తీసుకొని రికవరీ చేస్తామని పేర్కొన్నారు.

మల్లపురాజుపల్లిలో పడకేసిన పారిశుధ్యం

- ఇబకబందేలే సడేతేపకప కనసళే
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ - నాంపల్లి

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు అధికారుల పర్యవేక్షణ లోపంతో మురికి కూపాలుగా మారాయి. గ్రామపంచాయతీలకు పాలకమండలి లేకపోవడంతో గ్రామాల అభివృద్ధి సంగతి ఎలా ఉన్నా అధికారులు కనీసం పారిశుధ్య కార్యక్రమాలైనా సరిగా చేపట్టకపోవడంతో పారిశుధ్యం పడకేసి ప్రజలు అనారోగ్య బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంది.

మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో ఏ వీధిలో చూసినా పిచ్చి మొక్కలు, చెత్త కుప్పలు నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. గ్రామంలో వీధుల వెంట డ్రెయినేజీ కాలువల వెంట పిచ్చి మొక్కలు పెరిగి దోమలు ఎక్కువ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టుగా ఉన్న కాలనీ రోడ్లపై వర్షపు నీరు చేరి రోడ్డుపై నడవలేని పరిస్థితి ఏర్పడినా కనీసం మట్టి పోయించే నాథుడే కరువయ్యారని పలువురు కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలో నెల రోజులకు ఒకసారి కూడా డ్రెయినేజీ తీయించడం లేదని, బ్లీచింగ్ పౌడర్ అసలు ఎప్పుడు చల్లలేదని, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ నెలకు ఒకసారి మాత్రమే గ్రామంలో తిరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు.

గ్రామ అభివృద్ధిని పట్టించుకునే వారే లేరు:



బొంత తిరుపతయ్య, గ్రామస్తుడు

సర్పంచ్ పదవీకాలం ముగిసిన తర్వాత గ్రామ అభివృద్ధి గురించి పట్టించుకునే వారే లేకుండా పోయారు. గ్రామంలో నెల రోజులకు ఒకసారి కూడా చెత్త ఎత్తడం లేదు, డ్రెయినేజీలు తీయడం లేదు, బ్లీచింగ్ చల్లడం లేదు, దోమల నివారణ చర్యలు అసలే తీసుకోవడం లేదు. కొందరు ఇష్టం వచ్చినట్లుగా రోడ్డు పక్కనే చెత్త వేసి చుట్టుపక్కల గృహాల వారిని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు డ్రెయినేజీలు తీపించి, పిచ్చి మొక్కలను తొలగించి, ప్రతిరోజు ట్రాక్టర్ తో చెత్త సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

త్వరలో పారిశుధ్య కార్యక్రమాలు చేపడ్తాం
భరత్, పంచాయతీ కార్యదర్శి

మల్లపురాజుపల్లి గ్రామానికి నేను రెండు రోజుల క్రితం ఇన్‌చార్జిగా వచ్చాను. పూర్తి బాధ్యతలు ఇంకా తీసుకోలేదు. పూర్తి బాధ్యతలు తీసుకున్న వెంటనే పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టి గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | అక్టోబర్ 08, 2024 | www.navatelangana.com

రెండు లీటర్ల సారా స్వాధీనం



నవతెలంగాణ-చింతలపాలెం

సారా స్థావరాలపై పోలీసులు దాడి చేసి రెండు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారని ఎస్సై అంతిరెడ్డి సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర గుంటతండా గ్రామంలో పోలీసు నమ్మదగిన సమాచారం మేరకు ధరావత్ శాంతి ఇంటి వద్ద తనిఖీ చేయగా ఆమె ఇంటి వద్ద రెండు లీటర్ల ఐడీ లిక్కర్‌ని స్వాధీనం చేసుకొని ధరావత్ శాంతి పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీలకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ అందజేత



నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండల కేంద్రంలోని సివిల్‌సప్లై గోదాంలోని హమాలీలకు సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు తన భార్య వందనపు పద్మ జ్ఞాపకార్థం దాహార్తిని తీర్చేందుకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా హమాలీలు వెంకటేశ్వర్లను అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు, హమాలీ యూనియన్ అధ్యక్షులు ఎల్లయ్య, శ్యాంసుందర్, రమేష్, నరేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని ముక్త కంఠంతో ఖండించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఉగ్రవాదం పేరుతో గత సంవత్సర కాలంగా పాలసీనపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణ హెూమాన్ని ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గంట నాగయ్య, ఎం సీపీఐయూ జిల్లా కార్యదర్శి నజీర్ లు పిలుపునిచ్చారు. వామపక్షాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పాలసీనపై ఇజ్రాయిల్ దాడిని నిరసిస్తూ సోమవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ఇజ్రాయిల్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అనంతరం జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గురు వాదాన్ని అంతమొందించాలనే పేరుతో పాలస్తీనా పౌరులను లక్ష్యంగా చేసుకొని యుద్ధోన్మాదంతో ఇజ్రాయిల్ దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. 2023 అక్టోబర్ 7 నుండి సంవత్సర కాలంగా పాలస్తీనా పై యుద్ధం చేస్తున్న ఇజ్రాయిల్ చిన్నారులను మహిళలను అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని



వైమానిక భూతల దాడులు చేస్తుందని తెలిపారు. సామాన్య ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పాఠశాలల పైన ఆసుపత్రుల పైన మసీదుల పైన ఇజ్రాయిల్ బలగాలు దాష్టిక దాడులకు పాల్పడుతూ పెద్ద ఎత్తున మరణ హెూమాన్ని స ృష్టిస్తున్నారని పేర్కొన్నారు. అమెరికా సైనిక ఎత్తుగడలతో ఇజ్రాయిల్ రెచ్చిపోయి పాలస్తీనా పైన లేబనాన్ పైన దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. ఈ సంవత్సర కాలంలో పాలస్తీనా ప్రజలు సుమారు 42,000 మంది ప్రాణాలు కోల్పోయారని అనేకమంది అనాథలుగా నిరాశ్రయులుగా మారిపోయారని తెలిపారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడి విషయంలో ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోకుండా అమెరికాకు వత్తాసు పలికే విధంగా వ్యవహరించడం తగదన్నారు. ఈ కార్యక్రమానికి మైనార్టీ నాయకులు అస్రార్ అహ్మద్ మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి, దేవర వెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న ,వీరబోయిన రవి, సిపిఐ జిల్లా నాయకులు ధనుంజయ నాయుడు, కంబాలపల్లి శ్రీనివాస్, స ృజన, అనంతుల మల్లేశ్వరి, ఎల్లవుల యాదగిరి, బూర వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రాము, ప్రభాకర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కిరణ్, కొనుకుంట్ల సైదులు, సిపిఐఎం నాయకులు ములకలపల్లి రాములు, రణపంగ కృష?, ప్రభాకర్, వల్లభ దాస్ సాయికుమార్, బత్తుల వెంకన్న, జహంగీర్ లు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చే ప్రతి దరఖాస్తును ఎక్కువ రోజులు పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలన్నారు. ఉద్యోగులందరికీ బయోమెట్రిక్ విధానం ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలని తెలిపారు. సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయకపోతే సంబంధిత శాఖ జిల్లా అధికారి నే పూర్తి భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు తమ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ నివేదికలు అందించాలని సూచించారు. నేటి ప్రజావాణిలో భూ సమస్యలకి సంబందించి 20 దరఖాస్తులు,



పంచాయతీరాజ్ శాఖకి సంబంధించి 7 దరఖాస్తులు, జిల్లా సంక్షేమ శాఖ కి సంబందించి 7 దరఖాస్తులు, డీఆర్‌డీఏకి సంబంధించి 5 దరఖాస్తులు, వ్యవసాయ శాఖ కి సంబందించి 4 దరఖాస్తులు, ఇతర శాఖ లకి సంబందించి 16 దరఖాస్తులు, మొత్తం 59 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీప అప్పారావు, ఇంచార్జి డిపిఓ నారాయణ రెడ్డి, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ ఓ కోటాచలం, డీటీడీఓ శంకర్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను విస్మరించిన బీజేపీ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-మునగాల

కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని జగన్నాథపురంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలు వెంపటి బ్రహ్మం,షేక్ ఖాజాబీ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లకుపైగా గెలుస్తుందని ఊకదంపుడు పన్యాసాలు చేశారని విమర్శించారు.గత రెండు పర్యాయాలు గెలిచినప్పుడు కూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్కటి అమలు చేయలేదని చెప్పారు.అయోధ్యలో రామమందిరం కట్టిన మేమే గెలుస్తామనే దీమాతో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు వ్యతిరేక ఓటు వేసి తక్కు వి సీట్లు ఇచ్చారని ఎద్దేవా చేశారు చావు దప్పికన్ను లొట్టబోయిన ఇ తర పార్టీల బలంతోనే తిరిగి మోడీ మూడోసారి ప్రధాన మంత్రి అయ్యారని తెలిపారు.అలాగే రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందిన్నారు. అధికారం కోసం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్క టి పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా రైతు రుణమాఫీ సగం మంది రైతులకు మాత్రమే గుర్తించిందని గుర్తుచే శారు.రుణమాఫీ కాని కారణంగా పలువురు రైతులు ఆందోళనకు గురౌతున్నారని చెప్పారు.ప్రభుత్వాల మెడలు ఉంచే దమ్ము ఒక కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని గుర్తుచేశారు.అంతకు ముందు గ్రామంలో



వివిధ పార్టీలకు చెందిన వెంపటి లక్ష్మయ్య,వెంపటి రాములు, అమరగాని కనకయ్య, ఎల్లావుల సైదులు మల్లు నాగార్జున్‌రెడ్డి సమక్షంలో సీపీఐ(ఎం)లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం నూతన గ్రామ శాఖ కా ర్యదర్శిలుగా షేక్ ఖాజాబీ, భూతం వెంకన్న, దైద సైదులును తిరి గి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ కార్యదర్శిగా వెంపటి వీరబ్రహ్మం ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందాచంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు షేక్‌సైదా, వీరబోయినవెంకన్న, జూలకంటి కొండారెడ్డి, బచ్చలకూరి స్వరాజ్యం, రైతుసంఘం నాయకులు బుర్రి శ్రీరాములు, పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) కష్టజీవుల పార్టీ

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తుంగతుర్తి

సీపీఐ(ఎం) పార్టీ కష్టజీవుల కోసం తాడిత పీడిత ప్రజల కోసం ఎల్లవేళలా పోరాడుతుందని, కష్టజీవుల పార్టీ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పార్టీ అనేక పోరాటాలు చేస్తుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని,రాజ్యాంగాన్ని పరిరక్షించాలని దేశ సమగ్రతను పెంపొందించాలని కోరుకుంటూ, నయా సరళీకరణ ఆర్థిక విధానాలకు కొమ్ముకాస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాలని పోరాటాలు చేస్తుందన్నారు. అంతకుముందు మండల కే ంద్రంలో ఓరు గంటి అంతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన శాఖ మహాసభలో తుంగతుర్తి పట్టణ ఆ పార్టీ



కార్యదర్శిగా ఉప్పుల సోమయ్యను రెండోసారి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, నూతనకల్ మండల కార్యదర్శి శంకర్ రెడ్డి, తిరుమలగిరి మండల కార్యదర్శి ఉప్పలయ్య, నాయకులు తాటి విజయమ్మ,గడ్డం ఎల్లయ్య, సోమయ్య, మల్లయ్య, మల్సూరు ,తదితరులు పాల్గొన్నారు.

పూలమ్మ మృతి పార్టీకి తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-మద్దిరాల

గోరంట్ల గ్రామంలో సీపీఐ(ఎం) అభివృద్ధి కోసం పట్టుదలతో పని చేసిన బద్దం పూలమ్మ మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం అనారోగ్యంతో మ ృతి చెందిన బద్దం పూలమ్మ భౌతిక ఖాయంపై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గోరంట్ల గ్రామంలో దొరలకు వ్యతిరేకంగా పేద ప్రజల హక్కుల కోసం పనిచేయడంలో బద్దం పూలమ్మ కుటుంబం అగ్రభాగంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి కన్న వీరన్న, గ్రామ నాయకులు పోలోజు సైదులు, దీకొండ ఉపేందర్, బత్తుల మల్లారెడ్డి, రంగయ్య, పురుష లింగయ్య, తాళ్లపల్లి చంద్రయ్య, గజ్జల సత్యం, రాసమల్ల ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పిల్లలమర్రిలో అన్నదానం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహం దగ్గర సోమవారం గ్రామానికి చెందిన రాపర్తిసతీష్-పూజిత దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ముందుగా అర్చకులు పులి హరిశర్మ సమక్షంలో అమ్మవారి దీక్ష స్వాములతో దుర్గా చండీ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత మాదగోని శ్రీకాంత్-శిల్ప దంపతులు, దాతలు, కార్యక్రమ నిర్వాహకులు గడ్డం వెంకటేశ్వర్లు, కాంశెట్టి వంశి, తుటిపెల్లి విషు?, వాసంశెట్టి సందీప్, మేకపోతుల బాలకృష్ణ, గట్టికల్లు నవీన్, జెర్రిపోతుల చింటూ, గౌని భరత్, కాంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దుర్గా మాత ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలి

నవతెలంగాణ-సూర్యాపేట

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని, దుర్గమ్మ తల్లి ప్రజలను చల్లగా చూడాలని, ఎటువంటి కష్టాలు రాకుండా తన భక్తులను చల్లగా చూడాలని పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్త ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మికాంత్ అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ లో నిర్వహించిన చండి హెూమం సందర్భంగా వారు మాట్లాడారు.అనంతరం రాచకొండ శ్రీనివాస్ దంపతులు, చల్లా లక్ష్మికాంత్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, వీరవల్లి విజయ్ ,ఆలయ అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ , ముప్పారపు బాబురావు, సాగర్ , ఆలయ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

స్థానిక రంగా థియేటర్‌చౌరస్తాలో సీపీఐఎంఎల్ డెమోక్రసీ ఆధ్వర్యంలో పాలస్తీనాపై అమెరికా అండతో ఇజ్రాయిల్ జరుపుతున్న యుద్ధానికి వ్యతిరేకంగా సోమవారం నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, రైతు కూలీ సంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, మద్దెల ప్రతాప్, కామల్ల రవి, మద్దెల వెంకన్న, చరణ్, ప్రభాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పూజలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఆరో వార్డులో మాజీ పీఏసీఎస్ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.కాగా మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగని శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గాబుల శ్రీనివాస్,చిరుమామిళ్ల సుధీర్,ఎస్‌కె.అనిఫ్ పాల్గొన్నారు.

ఎంపీడీఓను కలిసిన ఆర్వీఎస్పీ నాయకులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పెన్‌పహాడ్ ఎంపిడిఓ జంజనాల వెంకటేశ్వర్లును తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ (ఆర్వీఎస్పీ) సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఎంపీడీఓను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండలంలోని గ్రామాలల్లో అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించి, పలు అంశాలపై మాట్లాడారు.పాఠశాలల అభివృద్ధికి చేస్తున్న పనుల గురించి, నిర్వహించిన పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం



రాష్ట్ర అధ్యక్షులు బంటుసందీప్, బీసీ కులాల సమన్వయ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు లక్ష్మీ నారాయణ, మండల నాయకులు దుబని మల్లేశ్, మామిడి నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పల్టీ వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

గుంతల మయంగా ఉన్న రోడ్డులో ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నేమ్మికల్ శివారులో ఆదివారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బోరింగు తండాకు చెందిన గుగులోత్ మల్సూర్ (30) పత్తి చేను వేరేందుకు నిమ్మికల్ నుండి కూలీలను తీసుకువచ్చి సాయంత్రం దింపేందుకు ట్రాక్టర్‌లో కూలీలను ఎక్కిచ్చుకొచ్చాడు. తిరిగి తండాకు వెళ్తుండగా నెమ్మికల్ శివారులో రోడ్డు పై ఉన్న గుంటల కారణంగా ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో మల్సూర్‌కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన మాల్సూరు మృత దేహాన్ని ఉదయాన్నే



సోమవారం పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు. టీజీ 29 టి1800 నెంబర్ గల ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లుదర్యాప్తులో భాగంగా ట్రాక్టరును పీఎస్‌కి తెచ్చి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌చే తనికి చేయించబడుతుందని ఏఎస్ఐ దస్తగిరి తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

నవతెలంగాణ-చివ్వెంల

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గుంపుల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మండల ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన మట్టపల్లి సందీప్ వయస్సు (23) తన తండ్రి శ్రీను యాదవ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తనను సూర్యాపేటలోని ఓ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అక్కడ ఉంచి...తాను ఒక్కడే మోటార్ సైకిల్ పై గుంపులకు బయలుదేరాడు. మధ్యాహ్నం 1గంట సమయములో గుంపుల గ్రామంలోకి వెళ్లేందుకు యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వైపుకు వెళ్తున్న కారు డ్రైవర్ తన కారును అతి వేగంగా నడుపుకుంటూ వచ్చి సందీప్ మోటారు



సైకిల్‌కు ఢీ కొట్టడంతో సందీప్ రోడ్డు మీద పడి తలకు ఇతర చోట్ల బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మరణించాడు. సందీప్ తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

డిజేలపై నిషేధం వెంటనే నిషేధించాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ, హుజూర్‌నగర్, పాలేరు నియోజ కవర్గాలలో ఉన్న డీజే యజమానులు కోదాడ పట్టణంలో సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కోదాడ డివిజన్ అధ్యక్షుడు అనంతు లింగస్వామి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో డీజేలు నిషేధించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే డీజేలను నిషేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డికి వినతిపత్రం అందజేయడానికి వెళ్తుండగా కోదాడ పోలీసులు అడ్డుకోవడం చాలా బాధాకరమన్నారు. డీజేల నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని, తమ



పొట్టకూటి కోసం పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి డీజేలను పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేణు,ఓం శ్రీను,ఉపాధ్యక్షులు వజీర్, కోశాధికారి బంగారు, తులస,కార్యదర్శి పండు, సిద్దు, సలహాదారులు జానీ, నరేష్, వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, 300 మంది డీజే కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. సోమవారం పట్టణంలో సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ,బీఆర్ఎస్‌కేవీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్ నిర్వహించారు.సీతారాం ఏచూరి చిత్రపటానికి



పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు .భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమాలకు, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆయన మరణం తీరని నష్టమన్నారు.. కార్మికులు ,కర్షకులు పేద ప్రజల కోసం సీతారాం ఏచూరి అందించిన సహకారం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌కెవి నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎరగాని గురవయ్య, నాయకులు చింతకాయల రాము, సైదులు, చలిగంటి జానయ్య, చింతకాయల మల్లయ్య, చింతకాయల పర్వతాలు, లాలయ్య, ఇంటితిరపయ్య ,కనకయ్య మామిడి విరబాబు, సైదులు, రామారావు, రమేష్, గోపాల్, జానకి రాములు , శ్రీహరి, నాగరాజు, అంజి పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత

నవతెలంగాణ-గరిడేపల్లి

పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్‌లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో కనిపెట్టి పోలీసులు భాధితులకు అంద జేసినారు. మండలంలోని కల్మల్ చెరువు గ్రామానికి చెందిన మహిళ అనంతు ప్రమీల, మరొక వ్యక్తి తడికమల్ల ప్రవీణ్ కాల్వపల్లి గ్రామానికి చెందిన కొల్లి ఆశీర్వాదం అను వారు కొద్ది నెలల కిందట పోగొట్టుకున్న ఫోన్ లను ఆధునిక సాంకేతికత ద్వారా తిరిగి భాదితునికి అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా గరిడేపల్లి ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటె కనుక పోలీసు స్టేషన్ సంప్రదిస్తే పోయిన ఫోన్ సి ఈ ఐ ఆర్ యాప్ ద్వారా కనిపెట్టవచ్చు అని తెలియజేయటం జరిగింది. అలా అని తమ వస్తువుల పట్ల ఎవరు అ జాగ్రత్తగా ఉండకూడదని ఆయన సూచించారు. తమ ఫోన్ లను తిరిగి అప్పజెప్పినందుకు ఎస్సై నరేష్‌కి వారు ధన్యవాదాలు తెలిపారు.

వరద బాధితుల సహాయార్థం చెక్కులు అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేతుల మీదగా నియోజకవర్గ అన్ని సహకార సంఘాల ద్వారా విరాళాలు చెక్కుల రూపంలో హైదరాబాదులో ఆమె నివాసంలో అందించినట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతిసంఘం నుండి రూ.10వేలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, చిమిర్యాల చైర్మెన్ రఘుపతి, కాపుగ ల్లుచైర్మెన్ నంబూరు సూర్యం,కోదాడ చైర్మెన్ ఓరు గంటి శ్రీనివా సరెడ్డి, ఎర్రవరంచైర్మెన్ నలజాల శ్రీనివాసరావు,బేతవోలు చైర్మెన్ బజ్జూరి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా గోగుల శేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం మండలంలోని నెమ్మికల్ లో జరిగినటువంటి వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఎన్నికల్లో ప్రత్యర్థి కుర్ర గోపి యాదవ్ పై 15 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నియామక పత్రాన్ని అందజేసి, శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000 పెంచుతామని, ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ కేంద్రంగా త్వరలోనే నిర్వహించబోయే నిరసన కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా నుంచి భారీగా వికలాంగుల తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గోగుల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా గెలిపించిన భారత వికలాంగులకు, పరిరక్షణ సమితి జిల్లా శ్రేణులకు , నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుర్ర గోపి యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు మున్న మధు యాదవ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుర్రం నరేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండ సైదులు, మహిళా నాయకురాలు వీరమ్మ, మంచాల వెంకన్న, గుంటి శివ, కృష, రాంబాబు, బిక్షం, రామచంద్రు, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

19 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల వ్యాప్తంగా 19 ధాన్యం కోనుగోల కేంద్రాలను ఏర్పాటు చేశామని తహసిల్దార్ హరి ప్రసాద్ తెలిపారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు వానకాలం వడ్లు కొనేందుకు త్వరగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని, ఈ సీజన్ నుంచే సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇవ్వాలని, సన్న రకం, దొడ్డు రకం వరి ధాన్య సేకరణ కేంద్రాలు వేర్వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. మండల వ్యాప్తంగా 19 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వాటిలో 11 కేంద్రాలు దొడ్డు రకం, 8 కేంద్రాలు సన్న రకం ఏర్పాటు చేశామని, మెప్మా ఆధ్వర్యంలో 1, పిఎసిఎస్ ఆధ్వర్యంలో 4, ఐకెపి ఆధ్వర్యంలో 14 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో నాగేశ్వరరావు, ఎంపీడీవో లాజర్,ఏపీఎం సైదయ్య, ఎస్సై సురేష్, సి ఎఫ్, మరియు పిఎసిఎస్ సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని న్యూ లైఫ్ చర్చిలో పాస్టర్ కృపా ఆనందం అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పాస్టర్ పీటర్ హనోక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆమోస్, ఉపాధ్యక్షులుగా జాషువా, ప్రధాన కార్యదర్శిగా ఫాస్టర్ పిట్ట మోజస్ మోజం, సహాయ కార్యదర్శిగా మోజస్,ట్రెజరర్‌గా పాస్టర్ ధన్‌పాల్,కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ నూకపొంగు కిరణ్,మొత్తం 50 మంది పాస్టర్లు పాల్గొన్నారు.కోర్ కమిటీ సభ్యులుగా పాస్టర్ సుధాకర్,పాస్టర్ డేవిడ్,పాస్టర్ దేవసహాయం ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ కోతి సంపత్‌రెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా రావాల్సిన నిధులను అందాల్సిన సహాయాన్ని మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి సహకారంతో అందిస్తామని తెలియజేశారు.

యాదగిరిగుట్ట నల్లచెరువులో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్టలోని నల్లచెరువులో సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది.యాదగిరిగుట్ట సీఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం..యాదగిరిగుట్టలోని నల్లచెరువులో మృతదేహం నీటిపై తేలియాడుతుందని స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెళ్లి డెడ్ బాడీని చెరువులో నుండి బయటకు తీశారు. మృతదేహం మొత్తం ఉబ్బి ఉండడంతో గుర్తుపట్టలేని విధంగా ఉంది.చెరువులో లభించిన మృతదేహం పురుషుడిదని, ఒంటిపై నలుపురంగు జీన్స్ ప్యాంట్ ఉంది. మృతదేహానికి సంబంధించి ఆధారాలు లభించలేదు.డెడ్‌బాడీకి పోస్టుమార్టం నిర్వహించి భువనగిరి ఏరియాహాస్పిటల్‌లో భద్రపర్చారు.

సొంత నిధులతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని గోవిందతండాలో లోఓల్టేజీ విద్యుత్ సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల నాయకులు ధీరావత్ రాజేష్‌నాయక్ తన సొంత నిధులతో నూతన ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణగోడలు కట్టించి పరిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాభి వృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు, యువకులు పాల్గొన్నారు.





సాయిగూడెం గ్రామాభివృద్ధికి తోడ్పాటునందిస్తా

- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం రాత్రి ప్రాథమిక పాఠశాల ఆవరణలో, క్రీడామైదానాన్ని ఆయన ముఖ్యఅతిథి హాజరై ప్రారంభించారు. స్థానికులతో క్రీడలు షటిల్,వాలీబాల్ ఆడారు.స్థానికులు డప్పు,చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి నిధులు వెచ్చించి క్రీడామైదానాన్ని చదును చేయించిన జ్ఞానేందర్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో సాయిగూడెం గ్రామ ప్రజలు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

కుర్రారంలో ఇసుకకు అనుమతి నిరాకరణ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన కొందరు ట్రాక్టర్ల యజమానులు ఇసుక రవాణా అనుమతి కోసం రాజపేట తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళగా నిరాకరించినట్లు తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు తెలిపారు.ఇటీవల ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక రవాణా అనుమతి తీసుకున్న నాలుగు ట్రాక్టర్ల యజమానులు ఇష్టారాజ్యంగా ఇసుక రవాణా చేసి డంపు చేసిన విషయం కలెక్టర్ వరకు వెళ్లి రెవెన్యూ అధికారులకు పెద్ద తలనొప్పి మారడంతో కురారం గ్రామ ట్రాక్టర్లకు ఇసుక అనుమతి ఇవ్వబోమని నిరాకరించారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి పట్ల నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సంవత్సరం కాలంగా పాలస్తీనా (గాజా) ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాక్రమణ,దుర్మార్గపు దాడులు తగవని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ అన్నారు.ఈవిషయమై మండలకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద సోమవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐఎంఎల్, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కల్లెపు అడవయ్య సీపీఐ (ఎం.ఎల్) జిల్లా కార్యదర్శి కెమిడి ఉప్పలయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, ప్రజాఫ్రంట్ జిల్లా నాయకుడు కావలి యాదయ్య,సీపీఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బెజాడి కుమార్,నాయకులు గడ్డం నాగరాజు, బూశపాక మహేష్, నేరేడు స్వామి,గిరబోయిన స్వామి, పోతుప్రవీణ్, పొన్నబోయిన రవి, మాలోత్ మోతీలాల్, ఇక్కిరి శ్రీనివాస్,బర్మ బాబు,దార ఓదయ్య, పేరపు ఐలయ్య, ఎలగందుల సిద్దులు, చిరబోయిన కొమురయ్య కుర్రి సత్యనారాయణ, రహీమతుల్ల, ఇరుగదిండ్ల వెంకటేష్, పంజాల మురళి, మామిడాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం కాల్వపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుంటి(చదువు) కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి కుటుంబసభ్యులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెంసంజీవరెడ్డి, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంజ నరేష్,నాయకులు ఇంజమహేష్, కళ్లెం పాండు, కాకల్ల శ్రీకాంత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-రాజపేట

భారతీయ జనతా పార్టీ రాజపేట మండలం 98 బూత్‌ల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు ,మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల నర్సింగరావు,ఓబీసీ మోర్చా నాయకులు చిల్మల్లపల్లి లక్ష్మణ్, సభ్యత్వ ప్రముఖ దాచేపల్లి శ్రీనివాసులు, దిద్ది సత్యనారాయణ, బేడిద కృష్ణయ్య, సోమసాని అశోక్, పెంట నాగరాజు, పాండవుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మోత్కూర్



ఇటీవల ఆస్పత్రి పాలై చికిత్స పొందుతూ సీఎం సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్న తొంట మల్లమ్మ రూ. 59000, కేసారాపు ఇందిరా రూ.47500,కంచర్ల రవీందర్‌రెడ్డి రూ.26500, సోమవారం ముశిపట్ల మాజీ సర్పంచులు పైళ్ల విజయ నర్సిరెడ్డి, తండా సత్తయ్య, లబ్దిదారులకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూదగాని పాండు, దేవరపల్లి రంగారెడ్డి, ఓబీసీ విభాగం మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్,గడ్డం లక్ష్మయ్య,మహమ్మద్ సమీర్,భూషిపాక రమేష్ ఎన్ఎస్‌యూఐ మండలఅధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంట నగేష్,గొలుసులు దుర్గయ్య, అన్నెపునర్సింహ,వల్లపు సమ్మయ్య,బొమ్మగాని ఉప్పలయ్య, శ్యామల ప్రకాష్‌రెడ్డి, దామరోజు సోమలింగాచారి, మూల నర్సింహ, వి.రాములు, ఎండి.ఖలీల్,భూషిపాక నరేష్,దేవరపల్లిఅర్జున్‌రెడ్డి, పాల్గొన్నారు.



గుట్ట బ్రిడ్జిని తొలగించాలని

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలోని బ్రిడ్జి పట్టణ ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని దాన్ని తొలగించాలని ,వివిధ ప్రాంతాల నుంచి యాదగిరిగుట్టకు వచ్చే బస్సులు పట్టణంలో గల బస్‌స్టేషన్ లోపలికి వెళ్లి ప్రయాణికులను భక్తులను దించి అక్కడి నుండే ఎక్కించుకోవాలని, రోడ్డుపైన దించవద్దని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్ ,జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య,సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు వీరబోయిన బంగారి, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు,మండల కౌన్సిల్ సభ్యులు నమిల సంజీవ, ర్యాకల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-మోత్కూరు

నిత్యావసరాల వస్తువుల ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని, పండుగ రోజుల్లో కూడ, పేద ప్రజలు, ఏమి కొనలేని పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వాలు ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. ఆపార్టీ పార్టీ 8 వ మోత్కూర్ మండల మహాసభ పాలడుగులో పసునూరి చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా గ్రామ పార్టీ నిర్మాణానికి కృషి చేసి, అమరులైన కొంపల్లి రామచంద్రు, ముక్కాముల యాదయ్య, బరిగేల శ్రీరాములు, దడిపల్లి లచ్చయ్యలకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో, క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికి, కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, ధరలు తగ్గించక పోవడంతో, అయిల్ కంపెనీలు కోట్ల రూపాయల లాభాలు దండు కుంటున్నాయని, పెరిగిన పెట్రోల్, డీజిల్, ధరలు తగ్గక పోవడంతో ప్రజలు నిత్యం వాడుకునే కూరగాయలు, ఆహార దాన్యాలు, ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెరిగి, పండుగ రోజుకూడా పేదప్రజలు ఏమి కొనలేని పరిస్థితి నెలకొందన్నారు.ఆయిల్ కంపెనీల లాభాలకోసం, ప్రజలపై మోడీ ప్రభుత్వం, బారాలు వేయడం దారుణమని విమర్శించ్చారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందన్నారు.జమిలి ఎన్నికల పేరుతో ప్రజల హక్కులను హరించి నిరంకుశ పాలన దేశంపై రుద్దాలని, ప్రజాస్వామ్యాన్ని,ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీయాలని బీజేపీ ప్రభుత్వం యత్నిస్తుందని,



దీనిని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల రాంరెడ్డి, రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, కురిమేటి యాదయ్య, కొంపల్లి ముత్తమ్మ, మామిడికృష్ణ, పిట్టల చంద్రయ్య, పాటి శ్రీనివాస్‌రెడ్డి, వెండి యాదగిరి, కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల బకాయి వేతనాలు పండుగలోపు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు
- లేదంటే విధులు బహిష్కరిస్తాం
- కలెక్టర్‌కు తేల్చి చెప్పిన కార్మికులు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



గ్రామపంచాయతీ కార్మికులకు బకాయిగా ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం కలెక్టర్ హనుమంతుకె. జెండగేకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం ఇచ్చే సందర్భంగా ముగ్గురు నలుగురు మాత్రమే వెళ్లాలని పోలీసులు సూచించడంతో అందరం వెళ్తామని కార్మికులు ధర్నాకు దిగడంతో పోలీసులు అనుమతించారు. వినతిపత్రం అందజేసిన తర్వాత కార్మికులు మాట్లాడుతూ పండుగలోపే వేతనాలు ఇవ్వాలని, లేదంటే విధులు బహిష్కరిస్తామని కలెక్టర్‌కు సంఘం నాయకులు తేల్చి చెప్పారు.అంతకుముందు ధర్నా జరిగిన కార్యక్రమంలో పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తామని చెప్పిన హామీ నేటికీ అమలు చేయలేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలలో అనేక కేటగిరీల వారీగా డ్రయినేజీ, బిల్లు కలెక్టర్‌గా కారోబార్లుగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్నారని గత ప్రభుత్వం పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాడులు బిగించే విధంగా మల్టీపర్పస్ వర్కర్ పేరుతో కేటగిరీలన్నింటిని రద్దు చేసిందన్నారు.కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.కాంగ్రెస్ అధికారం చేపడితే పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేస్తామని తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని అధికారం చేపట్టి సంవత్సరం కావస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ రద్దు పీఆర్సీ కార్మికులకు గుర్తింపు కనీస వేతనాలు అమలు చేయడం కారోబార్ బిల్ కలెక్టర్ స్పెషల్ స్టేటస్ లాంటి డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి చనిపోయిన కార్మిక కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఇన్సూరెన్స్ రూ.5 లక్షలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.గ్రామపంచాయతీ సిబ్బంది అందరికి రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండల భిక్షం, గడ్డం ఈశ్వర్, నాయకులు మంద యాదగిరి, బాలమల్లయ్య, కిష్టయ్య, రాము, ఎల్లమ్మయ్య, మల్లయ్య, స్వామి, శంకర్, అనిత, అమృత, ఎల్లమ్మ, బుజ్జమ్మ,లక్ష్మీ, నర్సమ్మ, గోపమ్మ, అండాలు, స్వరూప, వెంకటమ్మ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్‌పై అవాక్కులు,చవాక్కులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఆపార్టీ మండల, పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేష్ కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. సోమవారం వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఆలేరు నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు నింపిన ఘనత ఉందన్నారు.ఆలేరు మాజీ శాసనసభ్యులు



బూడిద భిక్షమయ్య ఎక్కడా కాంగ్రెస్‌ను విమర్శించకుండా నీటి పంపిణీ గురించి మాట్లాడుతుంటే చిల్లర మల్లారగా మాట్లాడుతున్నారని.. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. చేసింది చెప్పుకోవాలేగానీ, గొప్పలకు పోవొద్దని హితవు పలికారు. మేడిగడ్డ వద్ద కేవలం రెండు పిల్లర్లు కుంగిపోతే గగ్గోలు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సభ్యులు ఇప్పుడు నీళ్లు ఎలా పారుతున్నాయో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.రాజకీయాలలో పదవులు శాశ్వతం కాదని, నోటి దురుసు మానుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని, గోదావరి నీళ్ల ప్రజలకు ఎవరిచ్చారు తేల్చుకునేందుకు, చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే అయిన తర్వాత బీర్ల ఫౌండేషన్ సేవలు ఎందుకు బంద్ చేశావో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. జిల్లా నాయకులు కందుల శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా ,విచక్షణారహితంగా మాట్లాడడం నాలుక చిరుస్తామని చెప్పడం వారి విచక్షణకే వదిలేస్తామన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రచ్చ రామనర్సయ్య, మాజీ వైస్ఎంపీపీ కోరుకోపుల కిష్టయ్య,నాయకులు కొలుపుల హరినాథ్, కోటగిరి పాండరి, బేతి రాములు,పత్తి వెంకటేష్, ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, జూకాంటి ఉప్పలయ్య,పెద్దఉప్పలయ్య, జింకల భరత్ పాల్గొన్నారు.



ఆర్యవైశ్య ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో సోమవారం మహా చండి అవతారంలో పూజలు అందుకున్న దుర్గామాత భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాంసెట్టి చంద్రశేఖర్‌గుప్తా, మంచికంటి భాస్కర్ గుప్తా,పాలడుగు వెంకటేష్ గుప్తా, కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, దాచేపల్లి శ్రీనివాస్‌గుప్తా, బొబ్బిళ్ళ మురళి,నాంపల్లి శ్రీనివాస్‌గుప్తా, తడకమళ్ళ శ్రీనివాస్‌గుప్తా, సోమవారపు సత్తయ్యగుప్తా, చెరుకు అశోక్ గుప్తా, నీల సత్యనారాయణగుప్తా, మిరియాల కనకయ్యగుప్త, తోట యాదయ్యగుప్తా, కామిశెట్టి వెంకటేశ్వర్‌గుప్తా, సింగర్‌కొండ శ్రీనివాస్‌గుప్తా, కామిశెట్టి వెంకన్నగుప్తా, నీల రమేష్‌గుప్తా, గట్టు ప్రభాకర్ గుప్తా, గట్టు రఘురాములు, ఉప్పల కృష్ణయ్యగుప్తా, తదితరులు పాల్గొన్నారు.

18న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 18న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల ప్రయాణం పేరుతో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు జిల్లా నుండి కల్లు గీత కార్మికులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు కోరారు. స్థానిక వైఎస్సార్ ఫంక్షన్‌హాల్‌లో కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆఫీస్ బేరర్ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లవుతున్నా కల్లుగీత కార్మికుల జీవితాలలో మార్పు రాలేదన్నారు. ప్రభుత్వాలు కల్లుగీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించకపోవడం, కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవడం వల్ల గీత కార్మికుల జీవితాల్లో మార్పు లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది మాసాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధికనిధులు కేటాయించి.వృత్తి రక్షణ కోసం, గీత కార్మికుల యువత ఉపాధి అవకాశాలు మెరుగు కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు.



గీత కార్మికులందరికీ మోటర్ బైక్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులు సహజ మరణం పొందిన ఎక్స్‌గ్రేషియా వచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలకు పెంచాలని 18 డిమాండ్లతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమా వేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య గాజుల ఆంజనేయులు, బత్తిని భిక్షం,దూపటి వెంకటేష్ పాల్గొన్నారు.

డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



కుటుంబసర్వే డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలంలోని జంగంపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాల పేర్లు నమోదు చేయాలని సూచించారు. డేటాలో నమోదుకానీ కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయాలన్నారు. డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియ కోసం సర్వేను పకడ్బందీగా పక్కా కార్యాచరణతో కుటుంబసభ్యుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నవీన్‌కుమార్, మండలం పంచాయతీ అధికారి సలీం పాల్గొన్నారు.

మహాలక్ష్మీ సబ్సిడీ పత్రాలు అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం సోమవారం తెలంగాణ ప్రభుత్వం అభయహస్తం కార్యక్రమం 500కేఎల్‌పీజీ అందించే లక్ష్యంతో మహాలక్ష్మి పథకం అమలు చేస్తుంది.ఈ పథకంలో లబ్దిదారులకు పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడెం కాంగ్రెస్ గ్రామశాఖ చేపూరి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం యాదయ్య, భానుసత్తయ్య, సురేష్,వెంకటేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.



అమెరికా అండతోనే పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ పూరిత యుద్ధదాడులతో పాలస్తీనా అతలాకుతలమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు దాసరి పాండు విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రిన్స్‌కార్నర్ వద్ద యుద్ధాలను ఆపి శాంతిని నెలకొల్పాలని నిరసన చేపట్టారు.స్నేహపూర్వకంగానే పాఠశాలలు, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ ఈ దాడులకు పాల్పడిందని తెలిపారు.ఈ అత్యంత క్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 41 వేల మంది మరణించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువమంది మహిళలు, పిల్లలే సమిధులయ్యారని వివరించారు.భవనాలు, పాఠశాలల క్రింద మరో పదివేల మంది సమాధి అయ్యారని పేర్కొన్నారు. ఇజ్రాయిల్ పౌరులు హత్యలు, లైంగికదాడులు, ఇతర దాడులు, కిడ్నాప్‌లు వంటి అత్యంత హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని తెలిపారు.అంతర్జాతీయ న్యాయస్థానం దాడులను ఆపాలని కోరినప్పటికీ ఇజ్రాయిల్ పెడచెవిన పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం భువనగిరి మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, నాయకులు గడ్డం వెంకటేష్, వనం రాజు, ఓవల్దాస్ అంజయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కల్లూరి నాగమణి, బోడ భాగ్య, చింతల శివ, వల్లబుదాసు రాంబాబు పాల్గొన్నారు.



హమాలీ కార్మికులకు ఉపాధి కల్పించాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డుకు సివిల్ సప్లయి కార్పొరేషన్ ద్వారా వచ్చే ప్రొక్యూట్మెంట్ బియ్యాన్ని యధావిధిగా మార్కెట్ యార్డ్ కు వచ్చే విధంగా మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులకు జీవన ఉపాధి కల్పించాలని కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.కలెక్టర్ హనుమంత్ కె.జెండగేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11ఏండ్లుగా మార్కెట్ యార్డ్ లో బియ్యం దిగుమతి చేస్తున్నారని, పురుగుల సాకుతో బియ్యం రాకుండా చేసి కార్మికుల ఉపాధి దెబ్బతియొద్దన్నారు.పురుగులు రాకుండా ఎస్‌డబ్ల్యూసీ గోడౌన్ మేనేజర్ లికిత పూర్వకంగా హామీ ఇచ్చారని తెలిపారు. కరోన నుండి మార్కెట్ యార్డ్‌లో వడ్ల కొనుగోలు నిలిపివేశారని, ఇప్పుడు బియ్యం కూడా రాకుండా చేస్తున్నారని తెలిపారు.మార్కెటింగ్ శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, హమాలీ సంఘం నాయకులు వల్లస్ నర్సింహ, నరాల రమేష్, గజ్జి ఐలయ్య, కుంకుంట్ల బొజ్జయ్య, అందె మల్లేష్, చంద్రయ్య, గొర్ల బాల నర్సింహా, కృష్ణ, జగన్, వెంకటేష్, లింగస్వామి, ధర్మయ్య పాల్గొన్నారు.



మొగిలిపాకలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని మొగిలిపాక గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా నాయకులు మామిడి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి మొగిలిపాక గ్రామంలో మొగిలిపాక గోపాల్ అధ్యక్షతన జరిగిన ఆపార్టీ 13వ శాఖ మహాసభలో వారు మాట్లాడారు.మొగిలిపాక గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ అందుబాటులో లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వెటర్నరీ డాక్టర్ అందుబాటులో లేక ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.ప్రభుత్వం వెంటనే వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేసి డాక్టర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ప్రవేశపెట్టి పాఠశాల మూతపడకుండా కాపాడాలన్నారు. వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధానంగా మొగిలిపాకలో సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం నూతన కార్యదర్శిగా గుండెపురి నర్సింహను ఎన్నుకున్నారు.ఈ మహాసభలో ఆ పార్టీ శాఖ సహాయ కార్యదర్శి సంగి శ్రీనివాస్,నాయకులు మొగిలిపాక జంగయ్య, మర్ల నర్సింహ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) యాదగిరిగుట్ట మండల కార్యదర్శిగా బబ్బూరి పోశెట్టి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ఆదివారం సీపీఐ(ఎం) యాదగిరిగుట్ట ఎనిమిదో మండల మహాసభ నిర్వహించారు.ఆ పార్టీ మండల నూతన కార్యదర్శిగా బబ్బూరి పోశెట్టి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన మండల కమిటీ సభ్యులుగా భీమగాని రాములు, భీమగాని మాధవి, సత్య నారాయణ, ఇంజలింగం, శంకర్ ఎన్నికయ్యారు.



పురుషోత్తంరెడ్డికి నివాళులు

నవతెలంగాణ-కోదాడటౌన్



తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. కాగా సోమవారం సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు జూలూరుగౌరిశంకర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు.పురుషోత్తమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్‌రావు, తెర సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'మహ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం'

నవతెలంగాణ -దేవరకొండ



మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని ముఫీట్కు జావిద్ హుస్సేన్ కాస్మి, సయ్యద్ అజీముద్దీన్ అన్నారు. ఉత్తరప్రదేశ్ లో మహమ్మద్ ప్రవక్త పై నర్సింగ్ ఆనంద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం దేవరకొండ జామియాతుల్ ఉలేమా, ముస్లింల ఆధ్వర్యంలో మసీదు నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు . అనంతరం దేవరకొండ సీఐ నర్సింహులుకు ఫిర్యాదు చేశారు. ఉత్తర్ ప్రదేశ్ గజియాబాద్ కు చెందిన నర్సింగ్ ఆనంద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ముస్లిం లోకం ఖండిస్తూన్నమన్నారు. ఈ కార్యక్రమం లో రిజ్వాన్,యండి ఇలియస్ పటేల్, ఫారూఖ్ మౌలానా,నజీర్ మౌలానా,ఖాజా మోహినొద్దీన్,అన్సారీ కలీమ్,సాలర్ ఖదీర్,సలీమ్,ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల ఆదాని సిమెంట్ పరిశ్రమను పరిశీలించిన అఖిలపక్షం

- **రామన్నపేటను దామరచర్లగా మార్చొద్దు**

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట పట్టణంలో ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి కాలుష్యం కోరల్లో చిక్కుకున్న దామరచర్ల గా రామన్నపేటను మార్చొద్దని అఖిలపక్షాల నాయకులు కంపెనీ యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని గణేష్‌పహడ్ గ్రామంలో ఇటీవల ఆదాని కొనుగోలు చేసిన పెన్నా సిమెంట్ పరిశ్రమను రామన్నపేట అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పరిశీలించారు. సిమెంట్ పరిశ్రమ వల్ల కాలుష్యానికి గురైన అక్కడి పరిసర ప్రాంతాలను గ్రామాలను ఇండ్లను పరిశీలించి, అక్కడి ప్రజలను కాలుష్యం వల్ల ఎదురుకుంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల పరిస్థితి, కాలుష్య స్థితిని అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు సీపీఐ(ఎం)పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం మాట్లాడారు.దామరచర్ల లో ఉన్న పెన్నా సిమెంటు పరిశ్రమ కాలుష్య కారకంగా ఉందన్నారు. చుట్టూ 10కి.మీ మేర పచ్చని చెట్లు దుమ్ము, దూళితో నిండిపోయాయన్నారు.పరిసర గ్రామాలైన గణేష్‌పహడ్, శూన్యపహాడ్, జాన్ పహాడ్ గ్రామాల ప్రజలు వాయు కాలుష్యం మూలంగా అనారోగ్యాల బారిన పడుతున్నా రన్నారు.ఇండ్లలో ఉండే పరిస్థితి లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.పరిశ్రమ లోపల మొత్తం సిమెంట్ దుమ్ము, దూళితో ఊపిరి పీల్చుకునే పరిస్థితి లేకుండా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కో కన్వీనర్ రెహాన్, సీపీఐ మండల నాయకులు శివరాత్రి సమ్మయ్య, టీడీపీ మండల నాయకులు ఫజల్, బీఎస్పీ నాయకులు గూని రాజు, డీఎస్పీ నాయకులు నకిరేకంటి నరేందర్, సీపీఐ (ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు కన్నెబోయిన బలరాం, గోదాసు పృథ్వీరాజ్, కూరెళ్ల నర్సింహాచారి, నల్ల వెంకట్‌రెడ్డి, ఎండి జమీరోద్దీన్, గురజాల అంజిరెడ్డి, కందుల హనుమంతు, ఎండి నాసర్, పున్న వెంకటేశం, రాజు, రచ్చ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని విడుదల చేసిన కలెక్టర్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

సమాచార హక్కు చట్టం-2005 ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకుని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించే సమాచార హక్కు చట్టం ఆవిరావే దినోత్సవ సదస్సు కరపత్రంను నల్గొండ కలెక్టర్ సీ.నారాయణరెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర ఆవిష్కరించారు. సోమవారం నల్గొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కరపత్రం ఆవిష్కరించించి సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డా.బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు, జలసాధాన సమితి జాతీయ అధ్యక్షులు దుశ్య ర్ల సత్యనారాయణ, సైదులు, మేఖల శ్రీహరి, కాడబోయిన సాయి, మల్లయ్య, శంకర్, రాంబాబు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ అభినందనీయం

- **ఇండియన్ సొసైటీ ఆఫ్ జియోమాటిక్స్**

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట మున్సిపాలిటీ వారు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్ధలని రీసైక్లింగ్ చేసి తయారుచేసిన టైల్స్, బ్రిక్స్ ,అక్యూప్రెషర్ మాట్స్ పై చేస్తున్న విధానం అదుతేమని ఇండియన్ సొసైటీ ఆఫ్ జియోమాటిక్స్ చైర్మన్ డాక్టర్ కే. మ ృత్యుంజయ రెడ్డి, సెక్రెటరీ డాక్టర్ టి.విజయలక్ష్మి లు ప్రశంసించారు.సోమవారం హైదరాబాద్ నోవాటల్ హైటెక్స్ లో జరుగుతున్న నాలుగోవ ఇంటర్నేషనల్ కానారేన్స్ ఆన్ ఎన్విరాన్మెంట్ మేనేజ్ మెంట్ సదస్సులో వారు మాట్లాడారు.త్వరలో జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాలేజ్ హైదరాబాద్ రీసెర్చ్ స్కాలర్స్ ని, విద్యార్థులని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టు నిమిత్తం సూర్యాపేట ప్రాసెసింగ్ ఫెసిలిటీస్ని ఎక్సపోషర్ విజిట్ కి పంపిస్తామని తెలియజేశారు.ఈ సందరరేగా మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికపై సూర్యాపేట మున్సిపాలిటీ గురించి ఈ సదస్సులో ప్రస్తావించడం హర్షనీయమని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్లో సూర్యాపేట మున్సిపాలిటీ ఆర్.ఆర్.ఆర్ మోడల్ రెడ్యూస్ రీయూజ్ రీసైకిల్ విధానాన్ని పాటిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృషా?రెడ్డి, సింగరేణి అడిషనల్ మేనేజర్ జి. సురేష్,సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సి. హెచ్.శివప్రసాద్, సైంటిస్టులు, రీసెర్చ్ స్కాలర్స్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



నవ తెలంగాణ- క్లాక్ టవర్

పట్టణ శివారు ప్రాంతాల్లో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి.సలీం అన్నారు. ఆదివారం రాత్రి 18,19 వార్డుల ఆ పార్టీ శాఖా మహాసభ అమూల్య కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. కొత్తగా శివారు ప్రాంతాల కు వేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలో నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా నిత్యం అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. గుంతలు తవ్వి సరిగా పూడ్చకపో వడంతో వాహనదారులు పడిపోతు న్నారన్నారు. గుంతలు పూడ్చి ,పగల గొట్టిన చోట సిసి రోడ్లు తిరిగివేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఆ పార్టీ అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, రాష్ట్ర సీనియర్ నాయకులు అనంతరామ శర్మ ,రాసమల్ల రామచంద్రం తదితరులకు సంతాపం ప్రకటించారు. అనంతరం 18,19 వార్డుల శాఖ కార్యదర్శిగా కోట్ల అశోక్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా వీరబోయిన పంచలింగంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, శాఖ సభ్యులు కందుల అశోక్, దేవరంపల్లి రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నకిరేకంటి సుందరయ్య, శ్యాంసుందర్, నేరటి జానయ్య, కొండేటి అంజయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నియోజకవర్గ కేంద్రంలోనే ఏర్పాటు చేయాలి

- **బీఆర్ఎస్ నాయకులు తడకమల్ల రవికుమార్**

నవతెలంగాణ-తుంగతుర్తి

ఇంటిగ్రేటెడ్ స్కూలు నియోజకవర్గ కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని, తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం విద్య వైద్య రవాణా రంగాలలో వెనుకబాటుకు గురైందని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తడకమల్ల రవికుమార్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ కు తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామంలో శంకుస్థాపన చేయనున్న ఇంటిగ్రేటెడ్ స్కూలు నిలిపివేయాలని వినతి పత్రం అందజేసి మాట్లాడారు.ఈ సందరరేగా ప్రభుత్వాలు మారిన తుంగతుర్తి తలరాత మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ కేంద్రానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేసిందని దానిని స్థానిక ఎమ్మెల్యే తుంగతుర్తి మండలంలో ప్రభుత్వ భూమి లేదు అనే సాకుతో తిరుమలగిరిలో నిర్మించడానికి ప్రతిపాదనలు పంపించారన్నారు.తుంగతుర్తి మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో 365 జాతీయ రహదారికి ఆనుకొని 20 నుండి 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు.ఈ విషయంపై కలెక్టర్గా మీరు జోక్యం చేసుకొని తుంగతుర్తి ప్రాంతానికి అన్యాయం జరగకుండా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.ఈ సందరరేగా కలెక్టర్ స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొంకూరి మల్లేష్,కొండగడుపుల వెంకటేష్,మల్లికార్జున్,సురేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిషన్ విధానాన్ని రద్దు చేయాలి-ఎల్ఐసి ఏజెంట్లు

నవతెలంగాణ-సూర్యాపేట



నూతన కమిషన్ విధానాన్ని రద్దు చేసి ఏజెంట్ల కమిషన్ను పాత పద్ధతిలోనే ఇవ్వాలని ఎల్ఐసి ఏజెంట్లు డిమాండ్ చేశారు.ఆల్ ఇండియా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం స్థానిక బ్రాంచ్ వద్ద కమిటీ ఆధ్వర్యంలో ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. పాత కమిషన్ తగ్గించి తేదీ 1-10-2024 నుండి కార్పొరేషన్ నూతన కమిషన్ విధానాన్ని ప్రవేశపెట్టటం అన్యాయం అన్నారు. అంతే కాకుండా గత పాలసీలలో కూడా అనేక మార్పులు చేసి కొత్త పాలసీలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.ఈ క్రమంలో అన్ని ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీసులలో నూతన పాలసీలకు జరిగే దస్త్రం పూజలో ఏజెంట్లు పాల్గొనకుండా బ్రాంచ్ ఆఫీసుల ముందు నిరసన తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పాత పాలసీలను కొనసాగించాలని, ఏజెంట్లను ఎల్.ఐ.సి ని నష్టపరిచే ఐ.ఆర్.డి.ఏ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రీమియంపై జి.ఎస్టీ ని రద్దు చేయాలని పేర్కొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ మార్కాల వెంకటరెడ్డి, బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు చిల్లంచర్ల క ృష్ణయ్య, సారెడ్డి వెంకటరెడ్డి, గౌరవ సలహాదారు చెరుకు సత్యం, ఉపాధ్యక్షులు సల్వాది మల్లయ్య, కమిటీ సభ్యులు కుంచం రాములు పాల్గొన్నారు.

'మన ఇసుక వాహనంపై' శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-తిరుమలగిరి



తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసిల్దార్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఇసుక వాహనదారులకు ప్రభుత్వం తీసుకొచ్చిన 'మన ఇసుక వాహనంపై' శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక రవాణాపై సుపరిపాలన కోసం మన ఇసుక వాహనం అనే ప్రతిపాదన తీసుకోచ్చినట్లు తెలిపారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లో ఈ పద్ధతి ద్వారా ఇసుక రవాణా కొనసాగుతుందని తెలిపారు. ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ట్రాక్టర్ యజమాని రిజిస్ట్రేషన్ ఇసుక బుకింగ్ వెబ్‌సైట్: https://tsmiv.cgg.gov.in గూగుల్ ప్లే స్టోర్ యాప్: మన ఇసుక వాహనం ,ఆండ్రాయిడ్ ఆధారిత మొబైల్ అప్లికేషన్ రెండింటిలోనూ చేయవచ్చని తెలిపారు.ట్రాక్టర్ యజమాని సిస్టమ్‌లో తన లభ్యత స్థితిని యాక్టివ్ లేదా ఇన్‌యాక్టివ్‌గా అప్‌డేట్ చేయవచ్చన్నారు .ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ జాన్ మహమ్మద్,రెవిన్యూ కార్యాలయ సిబ్బంది, ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురవుతున్న గుట్టలను పరిశీలించిన అధికారులు

- **నవతెలంగాణ వార్తకు స్పందన**

నవతెలంగాణ-కోదాడరూరల్



గుట్టలు చదును చేస్తూ ఆక్రమణ అనే శీర్షికతో నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన అధికారులు మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఆక్రమణకు గురవుతున్న గుట్టలను సోమవారం పరిశీలించారు. ఈ సందరరేగా రూరల్ ఆర్ఐ శేషాద్రి, సర్వేయర్ నాగార్జున రెవెన్యూ అధికారులు ఆక్రమణకు గురి అయిన ప్రదేశంలో కొంతమంది మొక్కలు నాటాలని యత్నిస్తున్నారని చెప్పారు.ఆక్రమణ ప్రదేశంలో ఉన్న జెసిబిని చూసి డ్రైవర్‌కు చరవాణి ద్వారా మాట్లాడుతూ ఈ విధంగా ప్రభుత్వ భూమిలో ఆక్రమణకు జేసీబీ ల ద్వారా చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అధికారులను చూసి ఆక్రమణ చేసే వ్యక్తులు అక్కడనుండి పరారైనట్టు తెలిపారు. ప్రభుత్వ భూమిని గుట్టలను ధ్వంసం చేసిన ఆక్రమించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



స్నేహితుని కుటుంబానికి ఆర్ధిక సాయం

తుంగతుర్తి: తమతో పాటు బాల్యంలో చదువుకున్న స్నేహితుని కుటుంబాన్ని ఆదుకొని తమ స్నేహం విలువను చాటారు.మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో 2004-2005 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు తమతో చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు షేక్ నబీ పాషా ఇటీవల కాలంలో అకాల మరణం చెందాడు.అతనికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు, దీంతో అట్టి బాధిత స్నేహితుడి భార్య అగు షేక్ మున్నికి 30,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బొల్లం లింగయ్య, ఏనుగుతల ప్రభాకర్, షేక్ అజ్జు , కరుణాకర్, చర్లపెల్లి ఉప్పలయ్య, అందే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పెడియాట్రిక్స్ గ్యాస్ట్రోఎంట్రాలజీలో నైపుణ్యం ప్రదర్శిస్తున్న డాక్టర్ ఉపేందర్



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణానికి చెందిన డాక్టర్ శావా ఉపేందర్ పేడియాట్రిక్స్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ కోర్స్‌ను భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొదటి బ్యాచ్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎండి పూర్తి చేసి కొన్ని వేల మంది తల్లి గర్భంలో ఉన్న మూడు నెలల నుండి 9 నెలల వరకు వయసున్న పిల్లలకు చికిత్స చేసి కాపాడుతున్నారు.ఈనెల శని, ఆదివారాలలో న్యూఢిల్లీలో ఏఐఎంఎస్ వైద్యశాలలో జరిగిన సెమినార్‌లో పాల్గొని పలువురి ప్రశంసలు అందుకున్నారు.డాక్టర్ ఉపేందర్ కాకతీయ విశ్వ విద్యాలయంలో ఎంబీబీఎస్ రెండవ ర్యాంకు సాధించారు. అనంతరం ఆలిండియా మెడికల్ సైన్స్ ఇనిస్టిట్యూట్ ఏఐఎం ఎస్ న్యూఢిల్లీలో పీజీలో 22వ ర్యాంక్ సాధించారు.ఛండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇనిస్టిట్యూట్‌లో పెడియాట్రిక్స్ గ్యాస్ట్రో ఎంట్రాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ప్రథమస్థానంలో పొంది అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి గులాం నబి ఆజాద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు తదుపరి లక్నోలోని సంజయ్ గాంధీ పోస్ట్ గ్రాడ్యుయషన్ మెడికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో సూపర్ స్పెషాలిటీ డీఎం కోర్సులో పట్టా సాధించారు. కామన్వెల్త్ దేశాల వైద్యుల సమావేశంలో పాల్గొని పీడియాట్రిక్స్ గ్యాస్ట్రో ఎంట్రాలజీపై ఆరు గంటల పాటు చికిత్స విధానాలను గురించి అర్థవంతంగా వివరించారు. ప్రశంసాపత్రం అందుకున్నారు.అనంతరం హైదరాబాదులోని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డికి చెందిన ఏఐజి హాస్పటల్‌లో,సోమాజిగూడ లోని గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యశాలలో కొంతకాలం పనిచేశారు.తదుపరి విజయవాడలోని ఆంధ్రా హాస్పిటల్‌లో రమేష్ హాస్పటల్‌లో పేడియాట్రిక్స్ గ్యాస్ట్రోఎంటరాలజీ చికిత్స అందించారు. ప్రస్తుతం హైదరాబాదులో కూకట్‌పల్లిలో పేడియాట్రిక్స్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యశాలను సొంతంగా ఏర్పాటు చేసుకున్నారు.చిన్న పిల్లలు, పెద్దలకు వైద్యం అందిస్తున్నారు.హుజూర్నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఆస్పత్రికి వెళ్లిన సందర్భంలో నామమాత్రపు ఫీజులతో వైద్య సేవలు అందిస్తూ ఈ ప్రాంత ప్రజల ప్రశంసలను పొందుతున్నారు. ఖరీదైన వైద్యాన్ని అతి తక్కువ ధరలకు పేదలకు అందిస్తున్న ఆయన సదుద్దేశాన్ని ఈ ప్రాంతంలోని మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు పలువురు ప్రశంసిస్తున్నారు.

మేదరమెట్ల సీతారామయ్య 27వ వర్ధంతి



నవతెలంగాణ-గరిడేపల్లి

మండలం పరిధిలోని వెలిదండ గ్రామంలో సాయుధ తెలంగాణ పోరాట యోధులు మేదరమట్ల సీతారామయ్య 27వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పాల్గొని మాట్లాడుతూ సీతారామయ్య సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించారన్నారు.మునగాల, నడిగూడెం, మిర్యాలగూడ, చిలుకూరు, బేతవోలు గ్రామాల్లో దళాలను ఏర్పాటు చేసి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించి నీ భాంచన్ దొర అనే పదం నుంచి పేద ప్రజలని విముక్తులు చేసిన వ్యక్తుల్లో సీతారామయ్య ఒకరన్నారు. శ్రీ సీతారామయ్య గుంటూరు,కృష్ణా జిల్లాల్లో కూడా రహస్య జీవితాలు గడిపి కుటుంబాన్ని కూడా వదిలి పార్టీయే తన జీవితమని తన జీవితాన్ని పార్టీకి అంకితం చేశారన్నారు.ఆయన మన ముందు లేకపోయినప్పటికీ స్ఫూర్తిని ముందుకు తీసుకోవాల్సిన అవసరం నేటితరంపై ఉందన్నారు.అనంతరం సీతారామయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,మేళ్లచెర్వు మండలకార్యదర్శి సైదులు, మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య, పఠాన్, మైబెల్లి, మీసాల మట్టయ్య,మాజీ ఎంపీటీసీ సుశీల, లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ పుట్టల లక్ష్మమ్మ, సారెడ్డి సైదిరెడ్డి,బోయిళ్ల అర్జున్, గూడెపు లక్ష్మయ్య, వెంకట్ ,నారాయణ,కక్కిరేణి వెంకటయ్య, నందిపాటి సైదులు, అంజయ్య కిరణ్, గోపి,శాఖ కార్యదర్శి యానాల భిక్షమయ్య, మురళి పాల్గొన్నారు.



బస్వాపురం ప్రాజెక్టులో మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని వినతి

యాదగిరిగుట్ట రూరల్ : యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయం సోమవారం, యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగాం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో బస్వాపురం ప్రాజెక్టులో మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మా గ్రామం నుండి సుమారు 220 ఎకరాల భూమి ప్రాజెక్టు కోసం తీసుకున్నారు. భూమి కోల్పోవడంతో ఉపాధి కరువై, మా కుటుంబాలు రోడ్డున పడ్డాయి. అప్పట్లో మా పిల్లలు చదువుకొని ఉద్యోగాలు రాక వ్యవసాయం, పాడి పరిశ్రమ ద్వారా బ్రతికేవారు. భూమి కోల్పోవడంతో మా కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మా ఊరిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 88 సభ్యత్వాలు, రిజిస్ట్రేషన్ కలిగి ఉన్నాము. వీరందరికీ బస్వాపురం ప్రాజెక్టులో చాపలు పట్టుకొనుటకు పూర్తి హక్కు కల్పించి మా కుటుంబాలను ఆదుకుంటారని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మల సత్యనారాయణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నీటిని శుద్ధి చేసుకొని తాగాలి

నవతెలంగాణ-చింతలపాలెం

నీటిని శుద్ధి చేసుకుని తాగాలని డీఎంహెచ్ఓ నిరంజన్ అన్నారు. మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో డయేరియా ప్రబలటంతో మెడికల్ క్యాంప్ నిర్వహించడంతోపాటు ఇంటింటికి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకో మూడు రోజులు పాటు మెడికల్ క్యాంప్ నిర్వహించాలని, వాటర్‌శాంపిల్స్ పంపించి, పరీక్ష చేయించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా పైపు లీకేజీలను సరి చేసి, మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డా సచిన్, సీహెచ్ఓ వినోద్, సబ్‌యూనిట్ అధికారి సముద్రాల సూరి, డీపీఎంఓ అమర్, ఎంఎల్‌హెచ్‌పీఎస్ అఖిల, విజయ, ఏఎన్ఎం కళ్యాణి, హెల్త్ అసిస్టెన్స్ బి రాములు, యస్.వెంకటేశ్వర్లు, సైదులు, సునీత, సువర్ణకుమారి, రమణ, విజయలక్ష్మి స్వరూప, గాయత్రి, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, పాల్గొని బాధితులకు చికిత్స చేశారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలి

నవతెలంగాణ -మిర్యాలగూడ రూరల్



పాలస్తీనాపై చేస్తున్న ఇజ్రాయిల్ దాడులను ఆపాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య అన్నారు. ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో పాలస్తీనాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశం ఆయుధాల సరఫరాను ఇజ్రాయిల్‌కు ఆపాలని పాలస్తీనా ప్రజల మీద ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, నాయకులు కిరణ్, ఇమ్మానియేల్, భరత్, వినయ్, రాజయ్య, హరీష్, మురళి, సందీప్ పాల్గొన్నారు.

హోటల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీను

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్గొండ పట్టణ పరిధిలో పానగలు బైపాస్ రోడ్డులో సోమవారం నూతన ఆర్ఆర్ హోటల్ ను మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాద కరమైన వాతావరణంలో నాణ్యమైన సరసమైన ధరలకు చికెన్, మటన్ బిర్యానీలు, టీ కాఫీలు లభించనున్నట్టు తెలిపారు.. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, గుమ్మల మోహన్ రెడ్డి, హెూటల్ ఎండి రహీం ఖాన్ రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

డీజే సౌండ్ యజమానుల ధర్నా

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్



డీజేలను అనుమతించాలని కోరుతూ డీజే యజమానులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డీజే యజమానులు మాట్లాడుతూ వివిధ కార్యక్రమాలలో పెట్టే డీజే సౌండ్ వలల్ల విపరీత శబ్దంతో అనారోగ్య సమస్యలతో పాటు శబ్ద కాలుష్యం కూడా వస్తుందని ఉద్దేశంతో ప్రభుత్వం డీజే సౌండ్ పై నిషేధం విధించిందని పేర్కొన్నారు. డీజే సౌండ్ నిషేధించడం వల్ల నల్గొండ జిల్లా పరిధిలో సుమారు 800 కుటుంబాలు రోడ్డున పడాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు జరిగిన అన్ని ప్రభుత్వ ప్రయివేటు కార్యక్రమాలలో డీజే సౌండ్ వల్లే నాయకులు, మంత్రులు ప్రభుత్వ పథకాలు ప్రచారం పొందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కత్తుల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్. విజయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ సైదులు, సభ్యులు శ్రీనివాస్, నందు, వివిధ, నియోజకవర్గాల నుండి మండలాల నుండి వచ్చిన డీజే సౌండ్ యజమానులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పై నారాజు !

- కరిగిపోతున్న కాలం
- పండుగలన్నీ వెళ్లిపోతున్నాయి
- జాడలేని నామినేటెడ్ పోస్టులు
- నిరాశలో అధికార పార్టీ నాయకులు
- ముఖ్యమంత్రి,మంత్రులు, ఎమ్మెల్యేల వైపే అందరి చూపు

నవతెలంగాణ-సూర్యాపేట

పదేండ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పదవుల భర్తీలో జాప్యం చేస్తుండడంతో ఆశావహులు నారాజ్ అవుతున్నారు. ప్రధానంగా పార్టీ అధికారం లోకి వచ్చి అప్పుడే పది నెలలు పూర్తి కావస్తున్నాయి.మరి ఈ నేపథ్యంలో నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్న నాయకులు...కాలం కరిగిపోతుందని, ఇంకా తమకు ఎలాంటి పోస్టులు రావడం లేదని నిరాశకు లోనవుతున్నారు. పలు పదవులు ఆశిస్తున్నా నాయకులు, ముఖ్యులు, కార్యకర్తలు పార్టీ అధిష్టానం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాలను కొన్నిచోట్ల ఇటివలే భర్తీ చేస్తున్న విషయం తెలిసిందే.అదేవిధంగా గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మెన్ పదవులను కూడా ప్రభుత్వం ప్రకటించింది.కాగా ఉమ్మడి జిల్లాలో మాత్రం పదవుల భర్తీ లో జాప్యం చేయడాన్ని నాయకులు, కార్యకర్తలు ఆక్రోశాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జి లు పదవుల పంపకంలో ఎవరికి అవకాశం ఇస్తారో అని అందరూ ఆసక్తి గా ఎదురు చూస్తున్నారు

గుర్తింపు కోసం ఆరాటం...

ఎంతోకాలంగా అధికార పార్టీలో పనిచేస్తున్న వారు నామినేటెడ్ పదవితో గుర్తింపు వస్తుందని భావిస్తున్నారు.పార్టీలో తమకు పలుకుబడి ఉందని,నామినేటెడ్ పదవి సాధించడం ద్వారా నిరూపితమవుతుందని ఆశగా వున్నారు. వాస్తవానికి పార్టీ శ్రేణుల సమావేశంలో పార్టీకి అంకిత భావంతో పని చేసిన వారికి తప్పకుండా పదవులు వస్తాయని, పార్టీకి నమ్మకంగా ఉన్న వారిని వెతికి మరి సముచిత స్థానం అప్పగిస్తామని పైన ఉన్న అధిష్టానం నుండి కింది స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, బడా నాయకులు పలు సందర్భాల్లో చెబుతూ వస్తున్నారు. ఏ పదవి లేకుండా ఎంతో కాలంగా వున్న నాయకులు.. ఎవరికి వారు నామినేటెడ్ పదవులు వస్తాయని ఆశిస్తున్నారు.పార్టీ నాయకుల మధ్య అంతర్గత కలహాలు ఉన్నాయి.ప్రధానంగా బీఆర్ఎస్‌కు చెందిన నేతలు, ప్రజాప్రతినిధులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడాన్ని కరడుగట్టిన కాంగ్రెస్ వాదులు జీర్ణించుకోలేక పోతున్నారు. పార్లమెంట్,ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ విజయంలో నాయకుల కార్యకర్తల సమిష్టి కృషిని అధిష్టానం కొనియాడుతుంది. కానీ పదవులను మాత్రం నేటికీ భర్తీ చేయక పోవడం పట్ల పార్టీలో కొంత నిరాశ వ్యక్తం అవుతోంది. ఇక నామినేటెడ్ పోస్టుల భర్తీకి జీవో జారీ అయ్యే అవకాశం ఉందని, అందుకే నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ పెండింగ్ లో పెట్టినట్లు సమాచారం.

రాష్ట్ర స్థాయి పదవులపై గురి....

ఉమ్మడి జిల్లాలోని పలువురు నాయకులు రాష్ట్ర స్థాయి పదవులపై ఆశలు పెట్టుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్,, ఐసిడిఎస్ రీజనల్ ఆర్గనైజర్,రైతు సమన్వయ సమితి, ఆలయ అభివృద్ధి కమిటీలు, రాష్ట్ర స్థాయి పలు కార్పొరేషన్ చైర్మెన్లు,డైరెక్టర్ పదవులు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని మంత్రులకు ఎమ్మెల్యేలకు అత్యంత సన్నిహితులుగా పేరున్న వారు రాష్ట్ర స్థాయిలో పదవులు ఆశిస్తున్నారు.జిల్లా స్థాయిలో పలు ముఖ్యమైన పోస్టులలో అవకాశం లభిస్తుందని భావిస్తున్నారు. పార్టీలో చాల కాలంగా ఉన్న నాయకులు నామినేటెడ్ పదవుల్లో ఎదో ఒకటి దక్కించుకొని ప్రోటోకాల్ పరిధిలో ఉండాలని ఆశిస్తున్నారు.పదవులు ఆశించే నాయకులు తరచు హైదరాబాద్ వెళ్లి మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి వస్తున్నారు. అయిన నామినేటెడ్ పదవి రాకపోయే అని అధికార పార్టీ నాయకులు మదన పడుతున్నారు.ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పదవుల ప్రకటన పై మినవేశాలు వేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జి దామోదర్ రెడ్డి లు పదవుల భర్తీ పై అధిష్టానం వద్ద ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాలి.ఈ క్రమంలో నాలుగైదు రోజుల్లో వస్తున్న దసరా పండుగ పురస్కరించుకుని అయినా సరే పదవుల భర్తీ జరుగుతుందని ఆశావహులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

షాషా ప్రాపర్టీస్ ప్రయివేట్ కంపెనీ అక్రమ కబ్జాపై ..

రంగంలోకి దిగిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

- 200 ఎకరాలు అటవీ, రైతుల భూమిని కబ్జా చేశారంటూ ఆరోపణ
- పూర్తి నివేదిక వెంటనే సిద్ధం చేయాలని తహసీల్దార్‌కు ఆదేశం

నవతెలంగాణ-రాజపేట

పాషా ప్రాపర్టీస్ ప్రైవేట్ కంపెనీ అక్రమ భూకబ్జా బాగోతం సోమవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రంగ ప్రవేశంతో బయటపడింది.బాధిత రైతులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు నేరుగా కలిసి తమకు జరిగిన నష్టాన్ని, ఇబ్బందులను విన్నవించు కున్నారు.దీంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సోమవారం స్వయంగా బేగంపేట గ్రామానికి వచ్చి 216 సర్వే నెంబర్‌లోని కంపెనీ బాగోతాన్ని పరిశీలించారు. కాలినడకన అరగంటకు పైగా కంపెనీ వారు కబ్జా చేసిన స్థలంలో రెవెన్యూ అధికారులు బాధిత రైతులతో కలిసి తిరిగారు. రాజపేట మండలం బేగంపేట గ్రామంలో 216 సర్వే షాషా ప్రాపర్టీస్ ప్రైవేటు కంపెనీ వారు బేగంపేట ప్రజల నుండి సుమారు 140 ఎకరాల కొనుగోలు చేసి మిగతా రైతులకు ఉన్న 200 ఎకరాల్లోకి రైతులను రానివ్వకుండా వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ తాము చెప్పిన ధరకు కంపెనీకి అమ్ముకొని వెళ్లిపోవాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని తీన్మార్ మల్లన్నకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ దామోదర్‌కు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో స్వయంగా తీన్మార్ మల్లన్న, మండల రెవెన్యూ అధికారులు బేగంపేట గ్రామ ప్రజలు అందరూ కలిసి ఫీల్డ్ ఎంక్వయిరీ సంయుక్తంగా నిర్వహించారు. సుమారు 200 ఎకరాలు కబ్జాకు గురి చేసినారని ఎలాంటి పర్మిషన్ లేకుండా పెద్ద పెద్ద విస్ఫోటాలతో గుట్టలను పగులగొడుతున్నారన్నారు. దీనిపై స్పందించిన తీన్మార్ మల్లన్న సర్వే జరిగేంత వరకు అన్ని పనులను పనులు ఆపివేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూమి



216/30 లో 8 ఎకరాల భూమి ఎలాంటి పర్మిషన్ లేకుండా కంపెనీ వారికి ఇష్టం వచ్చిన విధంగా రోడ్లు నిర్మించుకున్నారన్నారు. వెంటనే సర్వేలు చేసి అటవీ శాఖ గవర్నమెంట్ భూమి హద్దులు తెలియజేయాలన్నారు.రైతుల భూములు సర్వే చేసి వెళ్లేందుకు దారి కూడా మ్యాప్ ద్వారా చూయించి ఇస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.అనంతరం రైతుల సమస్యలను పరిష్కరించేందుకు వచ్చిన తీన్మార్ మల్లన్నను సీపీఐ మండలశాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం చేనేతశాలువాలతో సత్కరించారు.

ప్రజాసమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.బస్వాపురం ప్రాజెక్టులో చేపలు పట్టేందుకు అనుమతించాలని కోరుతూ యాదిగిరిగుట్ట మండలం రాళ్ళ జనగాం గ్రామానికి చెందిన ముదిరాజులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టులో భూములు కోల్పోయామని అవకాశం కల్పించాలని కోరారు. వలిగొండ మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ సెక్రెటరీను ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరుతూ కొత్త వెంకటేశం వినతిపత్రం అందజేశారు. సెక్రెటరీ సురేష్‌రెడ్డి గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించడం లేదని ఆరోపించారు. బీబీనగర్ మండల కేంద్రంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు అప్పగించాలని, రామన్నపేట మండలంలోని దుబ్బాక,మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం గ్రామాల రైతులు ఆసిఫ్‌నగర్ కాల్వ నీటిని నిలుపుదల చేయాలని వినతిపత్రం అందజేశారు.వరి చేను కోతకు వచ్చాయని తమ సమస్యలను దృష్టిలో ఉంచుకొని నీటిని నిలుపుదల చేయాలని కోరారు.శాఖల వారీగా దరఖాస్తులను పరిశీలిస్తే రెవెన్యూ శాఖ 20, జిల్లా పంచాయతీ అధికారి 7,డీఈఈ హౌసింగ్ 2,జిల్లా ఎంప్లాయిమెంట్ 2,జిల్లా విద్యాధికారి 2, చేనేత 2,శిశు సంక్షేమ,జిల్లా గ్రామీణ అభివృద్ధి, నీటిపారుదల, జిల్లా పరిషత్ కార్యనిర్వహక,నుండి ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. మొత్తం 39 దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్ ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వేగవంతం చేయాలి

- పత్తి కొనుగోలు కేంద్రాలను 15లోగా ప్రారంభించాలి
- కలెక్టర్ సి .నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వ ప్రాధామ్య పథకాలను వేగవంతం చేయాలని కలెక్టర్ సి నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రజల వద్ద నుండి విద్యార్థులను స్వీకరించారు. కాగా ఈ సోమవారం 56 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించగా, ఇందులో రెవెన్యూ సంబంధించినవి 16, ఇతర శాఖలకు సంబంధించి 40 పిర్యాదులు ఉన్నాయి. అనంతరం నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులతో సమీపించారు. రైతులకు ఇబ్బంది లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని, జిల్లాలో 23 పత్తి కొనుగోలు కేంద్రాలను ఈ ఈనెల 15లోగా ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం పొడవు పింజ పత్తికి రూ.7521, మధ్యస్థ పింజ పత్తికి రూ. 7121 మద్దతు ధరను ప్రకటించిందని, కొనుగోలుదారులు మద్దతు ధర కన్నా తక్కువగా కొనుగోలు చేయవద్దని అన్నారు. వచ్చే సంవత్సరం నర్సరీల ద్వారా కోటి మొక్కలు పెంచేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశిస్తూ రానున్న సంవత్సరంలో ఆయా శాఖల ద్వారా నాటాల్సిన మొక్కల లక్ష్యాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఎల్ఆర్ఎస్ క్రమపద్ధీకరణలో భాగంగా రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు పహాని, ఎఫ్టిఎల్ , బఫర్ జోన్‌ల ఆధారంగా సమన్వయంతో క్రమబద్ధీకరించాలని చెప్పారు. 15 రోజుల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి కనిపించాలన్నారు. పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తెలిపారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తులను పరిశీలించి చెక్కుల పంపిణీకి సిద్ధం చేయాలని ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టి సారించాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వచ్చేలా కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు అన్నింటిని జాప్యం లేకుండా పరిష్కరించాలని, అప్పటికప్పుడే ఫిర్యాదులను పరిష్కరించి పిర్యాదుదారుకు తెలియజేయాలని, మండలాల్లో సైతం ఇదే పద్ధతి న పరిష్కరించాలని ఆదేశించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర?చంద్ర, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మౌలికసదుపాయాల కల్పనకు నిధులు పెంచాలి

- ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలని, పెరుగుతున్న నగరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. సోమవారం ఢిల్లీ పార్లమెంట్ హాల్లో నిర్వహించిన మొదటి స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరై తెలంగాణకు సంబంధించిన చర్చలలో తాను ప్రస్తావించిన అంశాలను వివరించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ ట్రాఫిక్ సమస్య వరంగల్ కరీంనగర్ నగరాల సమస్యలతో పాటు మున్సిపాలిటీల అభివ ృద్ధిపై చర్చలో ప్రస్తావించారు. హైదరాబాద్ చుట్టూ పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలు కార్పొరేషన్ కాకపోవడం వల్ల మౌలికసదుపాయాల లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పాటు ఇతర ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కొరత ఉందన్నారు. తెలంగాణకు సంబంధించిన అంశాలపై చర్చించారు.పదేండ్లలో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మంజూరు చేయాల్సిన 118.64 లక్షల ఇండ్లలో కేవలం ఒకటి పాయింట్ 508 లక్షల ఇండ్లను మాత్రమే మంజూరు చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ కొత్త ప్రభుత్వం 'ప్రజా పాలన' అర్హులైన పేద ప్రజల డేటాను సేకరించిందన్నారు.సుమారు 33.88 లక్షల ఇండ్లు అవసరం కాగా, వచ్చే ఐదేండ్లలో కోటి ఇండ్లను పూర్తి చేయాలని భారత ప్రభుత్వం యోచిస్తోందన్నారు.ఈ ఏడాది 6 లక్షల ఇండ్లను కేటాయించాలని కోరారు. మెట్రో, ప్రజా రవాణా సంబంధిత సమస్యలకు సంబంధించి హైదరాబాద్ వంటి నగరం దాదాపు 50 కి.మీ చుట్టూ విస్తరించడం, ప్రజా రవాణా లేక కనెక్టివిటీ లేకపోవడం నిరుద్యోగం,ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటుందని, ఈ విషయంలో రాష్ట్రాలను సమీక్షించి మద్దతు ఇవ్వాలన్నారు. గ్లోబల్‌తో పోటీ పడేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

పండుగ పూట పస్తులేనా ?

- పెరిగిన ధరలతో పేద ప్రజలు బెంబేలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ప్రజల భారం పేద ప్రజలపై పాడుతూ ఉండడంతో ప్రజలు నిత్య సంవత్సరము కొనుగోలు చేయకుండా పండగ పూట పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది. ఇటీవల కాలంలో అడ్డూఅదుపూ లేకుండా పెరిగిపోతున్న



నిత్యావసర వస్తువుల ధరలతో అన్ని వర్గాల ప్రజలు విలవిల్లాడిపోతున్నారు.ముఖ్యంగా పండగ సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టిన వ్యాపారులు ఒక వ్యూహం ప్రకారం వస్తువుల కృత్రిమకొరతను సృష్టించి ఇష్టానుసారం ధరలు పెంచుతూ రూ.లక్షలు గడిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఏ వస్తువు ధర ఎప్పుడు పెరుగుతుందో, ఎప్పుడు తగ్గుతుందో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. నాలుగేండ్లుగా వరి ధాన్యం అధిక దిగుబడులు వచ్చాయి. నిల్వ చేద్దామంటే గిడ్డంగులు కూడా సరిపోవడం లేదనీ, ప్రస్తుతం బియ్యం ధర మునుపెన్నడూ లేని విధంగా కిలో బియ్యం అరవై రూపాయలకు చేరింది. ఒక్క బియ్యం మాత్రమే కాదు పప్పు దినుసులు,మిర్చి, వంటనూనెల ధరలు ఆకాశాన్ని తాకాయి. పేద, మధ్యతరగతి, సామాన్యులు రాబోయే దసరా పండుగ సందర్భంగా కావాల్సిన సరుకులు కొని సంతోషంగా పండుగ జరుపుకోనే స్థితిలో లేరు. ముడి, రిఫైండ్ వంటనూనెలపై కేంద్రం దిగుమతి సుంకాన్ని ఒక్కసారిగా 20 శాతం వరకు పెంచడంతో వంటనూనెల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పామోలిన్, సోయా, సన్‌ఫ్లవర్ , సహా వివిధ రకాల నూనెలపై ఈ భారం పడనుంది. వీటి ముడినూనెలపై ఇప్పటివరకు సుంకం ఉండేది కాదు.ఇప్పుడు సుంకం ఏకంగా 20 శాతం విధించడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలపై అధిక భారం పడనుంది.రాష్ట్రంలో ప్రస్తుతం వంటనూనె ధర లీటరుకు 20 నుండి 40 రూపాయలు పెరిగింది. అల్లం కిలో రూ.100 నుండి -150 కి , వెల్లుల్లి కిలో రూ.300 నుండి -360, ఎండుమిర్చి కిలో రూ.200 నుండి 240కి, కందిపప్పు కిలో రూ.150 నుండి 175 కి, మినపప్పు కిలో రూ.135 కు చేరింది. పెసరపప్పు కిలోకు రూ.30 రూపాయలు, ఉల్లిపాయలు కిలో 60 రూపాయలకు చేరింది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. పెరిగిన ధరలను నియంత్రించేందుకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లైయ్ ,విజిలెన్స్, తూనికలు కొలతలు అధికారులు స్పందించి ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని ప్రజలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ధరల నియంత్రించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

పెరిగే ధరలను నియంత్రించాలి

వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు- కొడారి వెంకటేష్

రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల ప్రభావం పేద ప్రజలపై పడుతుంది.వ్యవసాయ మార్కెట్ పాలకులు, సివిల్ సప్లయ్, తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి పెరిగే ధరలను అదుపు చేయాలి.నిత్యావసర వస్తువుల ధరలనియంత్రణ పద్ధతులను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలి.పేద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉండాలి.కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కల్తీకి పాల్పడే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలి.

నకిలీ పాస్ పుస్తకాల ముఠాపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర లోగోలను ఉపయోగించి నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలను తయారు చేస్తున్న ముఠాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దవూర మండలం సంగారం గ్రామానికి చెందిన వురే రామచంద్రయ్య కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో 56 లక్షల మంది భగవత్ గీత గా నమ్మే పట్టదార్ పాస్ పుస్తకాలను కొద్ది మంది వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర లోగోలను ఉపయోగించి నకిలీ పాస్ బుక్‌లను తయారు చేస్తున్నారని ఆరోపించారు. కోర్ట్ కేసులలో వున్నా భూములని ఆసరాగా చేసుకొని కొంతమంది వ్యక్తులు డబ్బులకోసం ఫోర్జరీ చేసి కోర్టులను, ఇతర వ్యక్తులను, వ్యవస్థలను మోసగిస్తున్నారని తెలిపారు. ఇందుకు ఉదాహరణగా పెద్దవూర మండలం సంగారం గ్రామానికి చెందిన వురే మదరయ్య కు ఒరిజినల్ గా ధరణి పాస్ పుస్తకం ప్రకారం 4.37 ఎకరాల భూమి వుండాలి. కానీ అతడి భూమి కోర్ట్ కేసులలో ఉన్నందున, అతని కొడుకు వూరే రామచంద్రం అక్రమార్కులను ఆశ్రయించి 4.30 ఎకరాల వుండాల్సిన భూమిని 7.18 ఎకరాలుగా మార్చుకున్నాడని పేర్కొన్నారు. గత జులై 25 వ తేదీన తాసిల్దార్ కు ఫిర్యాదు చేయగా పరిశీలించిన తాసిల్దార్ అవి నకిలీ పాస్ పుస్తకాలే నని తేల్చి కేసు నమోదు చేయాలని ఎస్ఐ,సిఐ చెప్పారని పేర్కొన్నారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. నకిలీ పాస్ పుస్తకాలను స ృష్టించి అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



అంగన్వాడీ టీచర్ కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన అంగన్వాడీ కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేములపల్లి మండలం రావు వారి గూడెం గ్రామానికి చెందిన పి.అనూష గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తుందన్నారు. అదే మండలంలోని కామేపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ సెంటర్ కు అదనపు బాధ్యతలను నిర్వర్తిస్తుందన్నారు. శనివారం విధులు ముగించుకొని ఇంటికి సాగర్ ఎడమ కాలువ కట్టపై బైకు అదుపుతప్పి కాలువలో పడి పోవడంతో వరదలో కొట్టుకు పోయిందన్నారు. ఆమె మృతదేహం సోమవారం ఖమ్మం జిల్లాలో లభించిందన్నారు. ఆ కుటుం బానికి రూ.20 లక్షలు ఆర్థిక సాయం చేయాలని ,కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ టీయూ నాయకులు రొంది శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయ కులు సయ్యద్, ఆ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బొందు పార్వతి, ఇంద్రవెల్లి సైదమ్మ, బైరెడ్డి రాని, సుజిత, రాధాబాయి, స్వరాజ్యం, మంగతి, శోభ, కవిత, రషీదా,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికేట్స్ పోయినవి

నేను అనగా లంకెల గోపాల్‌రెడ్డి తండ్రి: పిచ్చిరెడ్డి (లేట్), అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామ నివాసిని ఆగష్టు 28 తేదిన నా సొంత పనుల నిమిత్తం టెన్త్ సర్టిఫికెట్ నెం.0927120862, ఇంటర్మీడియట్ నెం. 1121228452 గల మెమోలు తీసుకొని ద్విచక్ర వాహనంపై కోదాడ వైపు వెళ్తున్న క్రమంలో శాంతినగర్ గ్రామ శివారులో జారిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. కావున దొరికినవారు సెల్:9553660016 కు తెలియజేయగలరు.

పోలీస్ గ్రీవెన్స్ డే ను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రీవెన్స్‌లో వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు.

